VISALAANDHRA' VIJAYAWADA' Phone No. 376

4 పేజీలు ఒక అణా. రిజిష్టర్డు నెం. A 193

"ఫర్ ఎ లాస్టింగ్ పీస్ - -
- - ఫర్ ఎ పీపుల్సు డెమొక్రసీ"

[ప్రపంచంలోని 19 భాషలలో ప్రతివారం వెలువడే కామన్‌ఫారం పత్రిక]
ఇంగ్లీషు నకలు. సంవత్సరం చందా 4 రూపాయలు మాత్రమే
ఈక్రింది అడ్రసుకు చందాలంపితే నమూనాలు మీకు పంపుతుంది.
పీపుల్సు పబ్లిషింగ్ హౌస్ లిమిటెడ్,
ఖన్నాబిల్డింగ్, ఇర్విన్ హాస్పిటల్ ఎదురు, న్యూఢిల్లీ.

విశాలాంధ్ర

సంపుటి 4 ★ విజయవాడ: మంగళవారం జనవరి 31; 1956 ★ సంచిక 311

బొంబాయి కార్పొరేషనుకు
20మంది ప్రతిపక్షకౌన్సిలర్లరాజీనామా

బొంబాయి, జనవరి 30
బొంబాయిని కేంద్ర పాలిత ప్రాంతంచేసినందుకు నిరసనగా కార్పొరేషనుకు 25 మంది మునిసిపల్ కౌన్సిలర్లు రాజీనామాలు ఇచ్చారు. ఇందులో 23 మంది ప్రజాసోషలిస్టుపార్టీవారు. ఇద్దరు స్వతంత్రులు.

విశాలాంధ్ర ప్రకటన జరగకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు!

కాంగ్రెసు అధిష్టాన వర్గానికి ప్రకాశం పంతులుగారి హెచ్చరిక

విశాలాంధ్ర సమస్యపై ఆంధ్ర శాసనసభలో అత్యవసర తీర్మానం

ప్రతిపక్షనాయకులచే ప్రతిపాదన: స్పీకర్ రూలింగ్ రేపటికి వాయిదా

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, జనవరి 30

విశాలాంధ్ర నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వపు జాగువలన యేర్పడిన తీవ్రపరిస్థితిని చర్చించాలని కోరుతూ ప్రతిపక్షనాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, ఉపనాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, సోషలిస్టుపార్టీ ఉపనాయకులు శ్రీ కె. వి. యస్. పద్మనాభరాజుగార్లు సంయుక్తంగా నేటి ఉదయం ఆంధ్రశాసనసభలో ఒక అత్యవసర తీర్మానాన్ని ప్రతిపాదించారు.

తీర్మాన పాఠం యిలా వున్నది ఆంధ్ర శాసనసభ తక్షణమే విశాలాంధ్రను నిర్మించాలని కేంద్రాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించినప్పటికీ, హైద్రాబాద్ శాసనసభ్యులలో అత్యధిక సంఖ్యాకులు సత్వరమే విశాలాంధ్ర నిర్మించాలని కోరివున్నప్పటికీ విశాలాంధ్రను నిర్మిస్తూ ప్రకటన చేయకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న జాగుపట్ల ఆంధ్ర శాసనసభ తీవ్రమైన ఆందోళనను వెలిబుచ్చుతున్నది. ప్రజానీకం వ్యక్తంచేస్తున్న తీవ్రఆందోళనదృష్ట్యా విశాలాంధ్రనుగూర్చి వెంటనే ప్రకటన చేయవలసిందిగా యీ సభ వారు కేంద్రాన్ని మరొకసారి కోరుతున్నారు.

అత్యవసర తీర్మానంపై ప్రతిపక్ష నాయకులు సుందరయ్యగారు ప్రసంగించుతూ తక్షణమే విశాలాంధ్రను యేర్పాటుచేయాలని కోరుతూ శాసనసభ యింతకుముందే తీర్మానం చేసినప్పటికీ, కేంద్రం దానిపై ప్రకటనచేయకపోవడంవలన పరిస్థితులు విషమిస్తున్నాయన్నారు. ఇట్టి పరిస్థితిని నేడు చర్చించడం చాల అవసరమన్నారు.

సభానాయకుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ విశాలాంధ్రపై ప్రకటన చేయడంలో జరుగుతున్న జాప్యంవలన ఆంధ్రలో పరిస్థితులు విషమించుచున్నమాట వాస్తవమే నన్నారు.

విశాలాంధ్రపై ప్రకటన లేపుగాని ఎల్లుండిగాని రావచ్చని అనుకొంటున్నామని గోపాలరెడ్డిగారన్నారు. అట్టి ప్రకటన రానిపక్షంలో ఫిబ్రవరి 1. 2 తేదీలలో యీ అవసర తీర్మానాన్ని చర్చించడానికి తనకేమీ అభ్యంతరం లేదన్నారు.

సభాధ్యక్షులు శ్రీ లక్ష్మీనరసింహం దొరగారు తీర్మానంపై రూలింగ్ లేపుయిస్తానని ప్రకటించారు.

ఈనాములబిల్లు చర్చకై ఫిబ్రవరిలో శాసనసభ సమావేశం

అనంతరం సుందరయ్యగారు శాసనసభ్యుల కిందటేసిన ఎలెక్షనులలో 28 వ తేదీన ఈనాముల బిల్లుపై ఎన్నిసార్లు అడుగుతుందని తెలియజేసినా యింతవరకు ఆ బిల్లును ఎందుకు చర్చకు పెట్టలేదని ప్రశ్నించారు. ఇది దైతాంగాన్ని ఆందోళన పరుస్తున్న ముఖ్యమైన సమస్యకనుక బిల్లును వెంటనే చర్చకు ప్రవేశపెట్టాలని శ్రీ పిల్లలమర్రి అధ్యక్షుడు గాని, అధిష్టానవర్గంగాని కోరారు.

సభానాయకుడు శ్రీ గోపాలరెడ్డిగారు ఈనాములబిల్లుపై సిఫారసుల సంఘం నివేదిక ప్రభుత్వానికింకా అందలేదని చెప్పారు. సిఫారసుల సంఘం చర్చలు కూడ యింకా పూర్తికాలేదన్నారు.

సిఫారసులసంఘం నివేదిక అందిన తరువాత ఈనాముల బిల్లుసంగతి చర్చించడానికి బడ్జెట్ సమావేశాని కంటే ముందే, ఫిబ్రవరి 25, 26 ప్రాంతంలో శాసనసభను సమావేశపరుస్తామని గోపాలరెడ్డిగారు ప్రకటించారు.

ఈనాముల బిల్లును తక్షణమే చర్చకు ప్రవేశపెట్టాలని శ్రీ పిల్లలమర్రి లింగి పట్టుపట్టగా సిఫారసుల సంఘం నివేదిక రానిదే చర్చకు పెట్టడం సాధ్యపడదన్నారు.

ఫ్రాన్స్ నూతన మంత్రివర్గం

పారిస్, జనవరి 29

ఫ్రెంచి ప్రధాని పదవీ స్వీకరణకు అంగీకరించిన సోషలిస్టు నాయకుడు గైమోలే, తాను మంగళవారం మధ్యాహ్నంకాని, బుధవారం ఉదయం కాని, శాసనసభికు తన మంత్రివర్గసభ్యుల జాబితాను సమర్పిస్తానని నేటి రాత్రి ప్రకటించారు. తాను ఎన్నుకొన్న 12 మంది మంత్రులలో ఒక్కరు తప్ప మిగతావారంతా తన ప్రభుత్వంలో చేరడానికి అంగీకరించారన్నారు.

ఈ మంత్రులలో మాజీ ప్రధాని మెండేఫ్రాన్స్, ఏథయ్యేళ్ళ నీగ్రో ప్రముఖుడు డాక్టర్ హాఫెట్ బోయ్నీ, జనరల్ జ్యూ కాట్రూ, పీనే, మున్నగు వారున్నారు. పీనే బహుశా విదేశాంగ మంత్రిగా వుంటారు.

ముత్తిం మంత్రులలో ఐదుగురు సోషలిస్టులు, నలుగురు రాడికల్స్, యిద్దరు సమీప రాడికల్స్, ఒక సోషల్ రిపబ్లికన్, వీరు కాక జనరల్ కాట్రూ వున్నారు.

డాక్టర్ బోయ్నీ తప్ప మిగతావారంతా ఇటీవలలో ఫ్రెంచి ప్రభుత్వ మంత్రులుగా పనిచేసినవారే.

మెండేఫ్రాన్స్‌కి ప్రత్యేకంగా ఏ శాఖ వుండదు.

సిరియా అధ్యక్షుని భారతదేశ యాత్ర

డమాస్కస్, జనవరి 29

సిరియా అధ్యక్షుడు షుక్రీఎల్ కౌవాట్లీ భారతదేశం సందర్శించడానికి అంగీకరించారని ఇక్కడ అభిజ్ఞవర్గాల వారన్నారు.

ఫిబ్రవరి 14 నుంచి ఆయన పాకిస్తాన్‌లో పర్యటిస్తారు. ఆ పర్యటన పూర్తి అయిన తర్వాత భారతదేశం వస్తారట.

తక్షణనిర్ణయ ప్రకటన ఒక్కటే ఉద్రేకాలను చల్లార్చగలదని విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, జనవరి 30

అధిష్టానవర్గం విశాలాంధ్ర కనుకూలంగా తక్షణమే నిర్ణయం ప్రకటించకపోయినా దానికి వ్యతిరేకమైన నిర్ణయం చేసినా కాంగ్రెసు ప్రతిష్ఠ దెబ్బతినడమే కాకుండా చాలా తీవ్రమైన పరిణామాలు సంభవించగలవనీ, అప్పుడు వాటిని ఎదుర్కొనడం ఎవరికీ తరంకాదనీ ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు నేడు కాంగ్రెసు అగ్రనాయకత్వానికి ఒక హెచ్చరిక చేశారు.

చివరి నిమిషంలో విశాలాంధ్ర సమస్య విషమస్థితిలో పడిందనీ, విశాలాంధ్రకు ప్రమాదం ఏర్పడిందనికూడా ఢిల్లీనుంచి తెలియవస్తోంది. దీనితో ఇక్కడ కర్నూలులోని వాతావరణం అంతా మహాకల్లోలంగా వుంది. విశాలాంధ్రకు అనుకూలంగా తక్షణమే నిర్ణయాన్ని ప్రకటించాలని శాసన సభ్యులు ఢిల్లీకి పుంఖానుపుంఖాలుగా టెలిగ్రాములు పంపుతున్నారు.

ప్రకాశం పంతులుగారు అధిష్టాన వర్గానికి హెచ్చరికగా ఒక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో ఇలా వుంది:

నలుగురు పెద్దల సంఘంవారు విశాలాంధ్రను గురించి ఇంతవరకూ తమ నిర్ణయాన్ని ప్రకటించక పోవడం ఆశ్చర్యకరంగా వుంది.

విశాలాంధ్ర నిర్ణయ ప్రకటనలో జాప్యంవల్ల ఇప్పటికే ప్రజలలో పెద్ద ఆందోళన జనించింది. విశాలాంధ్రకు అనుకూలంగా వెంటనే ప్రకటన చేస్తేనే కాని ప్రజాహృదయాల్లోని సంక్షోభమూ ఆందోళనా చల్లారవు.

అధిష్టానవర్గంవారికి సలహాదార్లు అయినవారు ఆంధ్రులను అర్థం చేసుకొనలేక పోవడం చాల దురదృష్టకరమైన సంగతి. విశాలాంధ్రకు బదులుగా మరెట్టి నిర్ణయం జరిగినా అది కాంగ్రెసు ప్రతిష్ఠను మంగకలపడమే కాకుండా తీవ్రపరిణామాలకు కూడా అది దారి తీస్తుంది. అప్పుడా పరిణామాలను ఎదుర్కొనడం ఎవరి తరమూ కాదు.

ఇప్పటికి ఆరు దశాబ్దాలకు పైగా ఈ దేశ ప్రజలతో ముఖ్యంగా ఆంధ్ర ప్రజలతో నేను కలిసి మెలిసి పనిచేశాను. అందుకు ఈ మాట చెప్తున్నాను. విశాలాంధ్ర అనుకూలంగా తక్షణమే నిర్ణయాన్ని ప్రకటించవలసిందని అధిష్టానవర్గం వారికి తుది విజ్ఞప్తి చేస్తున్నాను.

కోవూరుతాలూకాలో ఎన్నికలనాటి కేసులు

శాసనసభలో ప్రశ్నలు

కర్నూలు, జనవరి 28

ఎన్నికల కొట్లాటల సందర్భంలో నెల్లూరుజిల్లా కోవూరు తాలూకాలో పెట్టిన కేసులు కొన్ని హింసాత్మక చర్యలకు సంబంధించినవి కాబట్టి వాటిని ప్రభుత్వం ఉపసంహరించుకొనడం సాధ్యంకానిపని అని నేడు శాసనసభ ప్రశ్నోత్తరాలసమయంలో ఈ పముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు తెలియపరచారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బస్వారెడ్డి శంకరయ్యగారడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ నెల్లూరు జిల్లాలో 142 మందిపై సెక్యూరిటీ కేసులు 16 మందిపై ఇతరవిధాలైన కేసులూ ఉన్నాయన్నారు.

శ్రీ శంకరయ్య: ఈ కేసులన్నీ పక్షపాతంతో పెట్టబడినవనీ ఎన్నికలలో కమ్యూనిస్టులకు వోటుచేశారనే కక్షతో పెట్టారనీ కొందరు శాసన సభ్యులు ఇదివరకు ప్రభుత్వానికి అర్జీలిచ్చారు. ప్రజలుకూడా అర్జీలు పంపారు. ప్రభుత్వం విచారణ జరిపించి పక్షపాతంగా ప్రవర్తించారని రుజువైనవారిపై చర్యతీసుకొన్నమాట నిజమేనా?

ఉపముఖ్యమంత్రి: విచారణ జరిగిన మాట నిజమే. కొందరు ఉద్యోగులకు వార్నింగులు ఇచ్చారు.

సుందరయ్య: ఈ కేసులన్నీ కోవూరు తాలూకాలోనే పెట్టడానికి కారణం ముఖ్యమంత్రిగారు కోవూరు తాలూకా వాస్తవ్యులు కావడం, వారి బంధువులైన కొందరు భూస్వాములు పోలీసు ఉద్యోగులను ఆకట్టుకొని ఒకే పక్షంవైన కక్షతో కేసులు పెట్టించారని ప్రజలనుకొంటున్న విషయం నిజమేనా?

మంత్రి: నిజం కాదు.

కేసులను ఉపసంహరించుకొంటారా అని ఎల్లమందా రెడ్డిగారు ప్రశ్నించగా మంత్రి తమకట్టి వుద్దేశం లేదని జవాబుచెప్పారు. —వి. వి.

పరిశ్రమ దారులతో నెహ్రూ ప్రభృతుల చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 30

బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేటి ఉదయం బొంబాయి బయలుదేరి వెళ్ళారు. నిన్న సాయంత్రం ఇక్కడికి వచ్చిన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ కూడా నేటి ఉదయం కలకత్తా వెళ్ళారు.

కొన్ని ఆర్థిక వ్యవహారాలపై వీరిద్దరూ ప్రధాని నెహ్రూతో చర్చలు జరిపారు. కొంతమంది ప్రముఖ పారిశ్రామికవేత్తలుకూడా - జె. డి. బిర్లా, హెచ్. పి. మోడీ, కస్తూర్భాయి లాల్‌భాయ్ ఈచర్చల్లోపాల్గొన్నారు. నెహ్రూ గృహంలో నిన్న రాత్రి జరిగిన ఈ సమావేశానికి కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారికూడా హాజరైనారు.

ప్రయివేట్ పారిశ్రామిక రంగానికి ఇక ముందు వుండే అవకాశాల గురించి ఈచర్చలుసాగాయట. ప్రభుత్వం నిర్ణయించిన విధాన పరిధిలో ప్రయివేట్ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తామని నెహ్రూ హామీ ఇచ్చారట.

బొంబాయి రాష్ట్రంలో కొత్త పాటి భూకంపం సంభవించినట్లు పూనాలోని భూకంప సూచక యంత్రాలు పట్టి తెలిపింది. ఈ ప్రదేశం పూనా నగరానికి 1705 మైళ్ళ దూరంలో ఉంటుట.

పూనా, జనవరి 29

సింకియాంగ్ రాష్ట్రంలో కొత్త పాటి భూకంపం సంభవించినట్లు పూనాలోని భూకంప సూచక యంత్రాలు పట్టి తెలిసింది. ఈ ప్రదేశం పూనా నగరానికి 1705 మైళ్ళ దూరంలో ఉంటుట.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో ఢిల్లీలో ఆంధ్రులు ప్రదర్శించిన నాగార్జున ప్రాజెక్టు



ఈ శిల్పంలో ముందు ఆంధ్ర ప్రభుత్వ చిహ్నమైన పూర్ణ ఘటం వుంది. దాని వెనుక సింహవాహనుడైన ఆంధ్ర మహావిష్ణువు.

ఆ వెనుక నున్నది నాగార్జున సాగర ప్రాజెక్టు - దాము, కొండలు, భారతదేశంలోకెల్లా పెద్దదైన నాగార్జున సాగరం కింద నాగార్జున శిలాస్తంభం.

సాగరమధ్య అమరావతీ స్తూపం, స్థూపానికి నాలుగువైపులా ఐదేసి అశోకస్తంభాలు పాడిపంటల సౌభాగ్యాన్ని పండించే పంపులు వున్నాయి. వీటన్నింటికీ పైన అశోక శిలాస్తంభం వుంది.

డాం కింద విద్యుత్కేంద్రం వుంది. ముందు కృష్ణాకాలువలూ డప్పుల వాయిద్యగాళ్లు పాడిపంటల సౌభాగ్యాన్ని కీర్తిస్తున్నారు.

అమర వీరులకు దేశమంతటా శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, జనవరి 30

భారత స్వాతంత్ర్య సమరంలో నేలకొరిగిన అమర వీరులను నేడు యావద్భారతదేశమూ రెండు నిముషాల మౌనంతో సంస్మరించి శ్రద్ధాంజలి సమర్పించింది.

ఢిల్లీలో మౌనసమయాన్ని తెలియపరచడం కోసం సరిగా పదకొండు గంటలకు ఫిరంగులు పేలాయి. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, ఇతరమంత్రులు, సేనానాయకులు రాజఘాట్‌లో గాంధీజీ సమాధికడ్డి చేరి శ్రద్ధాంజలి ఘటించారు.

వీరి సరసనే మౌంట్‌బాటెన్‌పతి కూడా చెప్పులు లేకుండా నిలిచి శ్రద్ధాంజలి సమర్పించింది.

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ సమాధికి పుష్పాంజలి సమర్పించగానే భూతలనౌకా వైమానికి దళాలవారు ఒక్కొక్క దళానికి 50 మంది చొప్పున ఆయుధాలను తిప్పిపట్టి తలలువంచి అమరవీరులకు నోహోదులు సమర్పించారు. అమరవీరుల సంస్మరణ సూచకమైన స్వరాలతో ఫౌజు బాకాలు ఊదారు.

రెండునిమిషాల మౌనమూ అయిపోగానే మానవుని అజేయత్వాన్ని సూచించే స్వరాలతో తిరిగి బాకా లూదారు.

ఆ తర్వాత వందలమంది సమాధికి ప్రదక్షిణాలు చేసి పుష్పాంజలి సమర్పించారు. కొందరు నూలు విచ్చెలను సమర్పించారు.

నవజీవనా తరఫునా, పాకిస్తాన్ తరఫున కూడా పుష్పగుచ్ఛాలన ఆయాదేశాల దౌత్య ప్రతినిధులు సమాధిపై వుంచారు.

యావద్భారత నగరాలనుంచి ఇలాగే వార్తలు వస్తున్నాయి.

పూనాలో అరెస్టులు

పూనా, జనవరి 30

144 వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన 26 మందిని నేటి మధ్యాహ్నం ఇక్కడ పోలీసులు అరెస్టుచేశారు వీరిలో ఇద్దరు స్త్రీలు.

కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి. డి. చిత్తాలే, సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఆర్. పి. భండారీ, శ్రీ టి. ఎస్. లొనారీ, శ్రీ పాలిగ్రామరావెటేకే, మున్నగువారు అరెస్టయినారు.

కిడ్నాప్ ఆఫీసువద్దకు యాత్రను నడిపించడానికి సోషలిస్టు, కమ్యూనిస్టు, సోషలిస్టుపార్టీలు సంకల్పించినందున 144 వ సెక్షన్ విధించారు.

పూనానగర కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి ఒక ప్రకటనచేస్తూ, బొంబాయిని కేంద్రపాలిత ప్రాంతంగా చేయాలని నిశ్చయించి, భారత ప్రభుత్వం మహారాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసినందుకు నిరసనగా ఈయాత్రను తలపెట్టామన్నారు. ఈ విధమైన ఆందోళన కూడదని ఇటీవల మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేసిన తీర్మానాన్ని ఖండించడంకూడా యాత్ర ఉద్దేశమన్నారు.

ఆల్జీరియన్ విప్లవకారుల హత్య

ఆల్జీర్స్, జనవరి 29

అల్జీరియాలో కర్ఫ్యూ కొనసాగుతున్నప్పటికీ, ఆల్జీర్స్ ప్రాంతాలలో నిన్న క్రైస్తవ పౌరులు పలు చోట్ల ఆల్జీరియన్ విప్లవకారులను చంపివేసినట్లు ఇక్కడికి వార్తలందాయి.

ట్యూనీషియాలో జాతీయ నాయకులు సాలా బెన్‌యూసఫ్ అను మనుషులపై పోలీసులు దాడిచేసి, 50 మందిని అరెస్టు చేశారు. యూసఫ్ మాత్రం తప్పించుకొన్నట్లు.

కమ్యూనిస్టుపార్టీకి కర్నూలుజిల్లా ప్రజల 10 వేల రూ. విరాళం

కర్నూలు, జనవరి 30

కమ్యూనిస్టుపార్టీ నిధి సేకరణ కోసం రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు కర్నూలు జిల్లాలో జరిపిన పర్యటన సందర్భంలో ప్రజలు పార్టీకి రు. 4 వేల రూపాయలు విరాళమిచ్చారు. రు. 6 వేల రూపాయల వరకు వాగ్దానాలు వచ్చాయి.

నిన్న రాత్రి యిక్కడ జరిగిన బహిరంగసభలో శ్రీ నాగిరెడ్డిగారు యీవివరాలన్ని ప్రకటించారు. కర్నూలు పట్టణంలోని వనస్పతి ఫ్యాక్టరీ కార్మికులు, మున్సిపల్ కార్మికులు రు. 600 లు విరాళమిచ్చారు.

'భాషారాష్ట్ర ఆందోళనలతో సంబంధం వద్దు'

శ్రీ అశోకమెహతా సూచన

అహ్మదాబాద్, జనవరి 29

భాషారాష్ట్ర ఆందోళనలతో ప్రజాసోషలిస్టులు సంబంధం పెట్టుకోరాదని వాటికి దూరంగా వుండి జాతీయైక్యతను బలపర్చాలని శ్రీ అశోక మెహతా నేడు సూచించారు.

అహ్మదాబాద్ ప్రజా సోషలిస్టు కార్యకర్తల సభలో శ్రీ మెహతా ప్రసంగిస్తూ, భాషారాష్ట్ర ఆందోళనలు జాతి భావించినట్లుగానే, దేశ ఐక్యతకు భంగకరం అని తెలియజేశారు.

విశాలాంధ్ర ఏర్పడిన పిదపనే ఇతర ప్రతిపాదనల ఆలోచన

ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 29

ముందు ముక్కోటికి పైగానున్న తెలుగు ప్రజలతో కలిపి విశాలాంధ్రను ఏర్పరచితేనే గాని అటు మహారాష్ట్రతోగాని ఇటు కర్నాటకంతోగాని కలిపి పెద్ద ద్విభాషా రాష్ట్రాన్ని ఏర్పరచాలన్న ప్రతిపాదనను ఆలోచించే సమస్య లేదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడిక్కడ ప్రకటన చేస్తూ స్పష్టం చేశారు.

కాంగ్రెసు అధ్యక్షునితో మాట్లాడిన సందర్భంలో తాను ఆంధ్ర-మహారాష్ట్ర ప్రాంతాలను కలిపి ఒకే ద్విభాషా రాష్ట్రంగా చేయాలన్న ప్రతిపాదనను బలపరచానని కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తపై వ్యాఖ్యానిస్తూ శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ఒక ప్రకటన చేస్తూ యింకా యిలా అన్నారు

"నేను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్‌తో జరిపిన సంప్రతింపుల సందర్భంలో ఏర్పాటు అన్నానంటే అది ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారుచేసిన ఆంధ్ర-మహారాష్ట్రుల ద్విభాషారాష్ట్ర ప్రతిపాదనపై మాట మాత్రంగా అన్నమాటలే. అంతేకాని అలాంటి ప్రతిపాదన కాంగ్రెసు అధ్యక్షుడు గాని, అధిష్టానవర్గంగాని చేయలేదు. "ముందుఆంధ్రలోను, తెలంగాణాలోనూవున్న తెలుగుభాషా ప్రజలను కలిపి విశాలాంధ్రను ఏర్పరచడంలో ఏలాంటి విలంబన జరగదని ఆశించుతున్నాను. ఆ తరువాత భారత సమైక్యతదృష్ట్యా పెద్ద ద్విభాషా రాష్ట్రాలను ఏర్పరచాలన్న ప్రతిపాదనను గురించి ఆలోచించేందుకు వీలుపడుతుంది

ఈ సందర్భంలో కాంగ్రెసు అధిష్టానవర్గం ఎలాంటి నిర్ణయం తీసుకొన్నా దానిని ఆమోదించవలసిందిగా ఆంధ్ర ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నాను.

రైల్వే స్టేషన్లలోకి, హోటళ్ళలోకి నీగ్రోలను రానివ్వరాదని అమెరికాలోని మిస్సిస్సిపి రాష్ట్రశాసనసభ తీర్మానించింది

1956 జనవరి 31 మంగళవారం
మన్మథనామ సంవత్సర
పుష్య బహుళ
నవమి ప. 1—50
ఉ. ఫ. రా. 10—20

విశాలాంధ్ర

31-1-56 మంగళవారం

ఐసెన్‌హోవర్ తిరస్కృతి

సోవియట్ ప్రధానిబుల్గానిన్ చేసిన నిరాక్రమణ సంధి సూచననునిరాకరిస్తూ అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ చేసిన వాదనలు, ప్రపంచ శాంతిపట్ల అమెరికాకు ఎంతటి నిర్లక్ష్య భావం కలదో, తెలియజేస్తున్నాయి.

ఐ. రా. స. ప్రణాళికలో ఉన్న అంశాలవల్ల శాంతి ఏర్పడనప్పుడు, తిరిగి అవే అంశాలు అమెరికా సోవియట్ నిరాక్రమణ సంధిలో ఉటంకించబడినంత మాత్రాన ప్రయోజనమేమిటని ఐసెన్‌హోవరు ప్రశ్నిస్తున్నాడు. ఒడంబడికలవల్ల లాభం లేదని, ఆచరణలో మార్పు రావలెనని, ఒక్క కలం పోటుతో శాంతి ఏర్పడుతుందనే భ్రమను కలిగించటం తన కిష్టం లేదని కూడా, అమెరికా అధ్యక్షుడు తన సమాధానంలో తెలియజేశాడు.

ఐ. రా. స. ప్రణాళికలోని సూత్రాలకు విరుద్ధంగా, ప్రాంతీయ సైనిక కూటములను నిర్మించి, సోవియటు రష్యాను దిగ్బంధం చేయవలెనని అమెరికా యత్నించింది. నేటికీ ప్రయత్నిస్తున్నది. కొరియా, ఇండోచైనాలలో యుద్ధజ్వాలలను రగిల్చి, దూరప్రాచ్యాన్ని తన రాక్షస విహారానికి ఆటభూమిగా చేసుకోదలచింది. 40 కోట్ల చైనా ప్రజలకు ప్రాతినిధ్యం వహించే చైనా ప్రభుత్వానికి ఐ. రా. స. లో స్థానమివ్వటానికి ఇప్పటికీ నిరాకరిస్తున్నది. ఐ. రా. స. ఏర్పడ్డప్పటినుంచీ, ఆ సంస్థ మూలసూత్రాలకు విరుద్ధంగా ప్రవర్తించి, ఆ సంస్థను నిర్వీర్యం చేయాలని ప్రయత్నించిన దేశం అమెరికాతప్ప వేరొకటికాదు. అట్టి అమెరికా ప్రభుత్వం, తన విద్రోహాన్ని దాచిపెట్టుకొని, ఇతరులెవరో ఐ. రా. స. సూత్రాలను ఉల్లంఘిస్తున్నారనటంకంటె మోసం మరొకటి లేదు. ఈనాటికీ ఐ. రా. స. ఇంకా సజీవంగా ఉన్నదంటే, అందుకు కారణం, సోవియట్, తదితర శాంతికాముక దేశాల కృషి మాత్రమే.

కలంపోటుతో శాంతి ఏర్పడుతుందనే భ్రమను కల్పించటం అమెరికాకు ఇష్టం లేదట. అవును, అణుబాంబులను, ఉదజని బాంబులను ప్రయోగిస్తాము సుమా అని మాటిమాటికి బెదిరించటమే పనిగా పెట్టుకున్న అమెరికన్ సామ్రాజ్యవాదులకు, శాంతి వాతావరణం కలిగించటమంటేనే కంటకంగా ఉండటంలో ఆశ్చర్యం లేదు.

బెదిరింపుల ద్వారా, బలప్రయోగం ద్వారా, ప్రపంచాధిపత్యానికై పనుగులాడటమే అమెరికా విదేశాంగ విధానానికి మూల సూత్రం. ఐసెన్‌హోవర్ సమాధానం ద్వారా ఈ విషయం మరొక్కసారి స్పష్టమైంది.

ఇందుకు విరుద్ధంగా సోవియట్ యూనియన్ అన్ని దేశాలతోను స్నేహ సంబంధాలను వాంఛిస్తున్నది. సోవియట్ ద్వేషమును తిన విదేశాంగ విధానానికి మూలసూత్రం చేసుకొని, కమ్యూనిస్టు కాలుదువ్వుతున్న అమెరికాతో సైతం నిరాక్రమణసంధి ప్రతిపాదనను సోవియట్ యూనియన్ చేసిందంటే, ప్రపంచశాంతిని రష్యా ఎంతగా వాంఛిస్తున్నదో, తదాశయ సాధనకై ఎంతటి స్నేహ సహనభావానాలను ప్రదర్శిస్తున్నదో స్పష్టం కాగలదు.

మూడవ ప్రపంచయుద్ధం రానటమంటే, అణు ఉదజని బాంబు ప్రయోగాలతో మానవ నాగరికత సర్వనాశనం కావటంతప్ప వేరుకాదు. కనుకనే యావత్ప్రపంచము, శాంతికాముక ప్రజానీకం, మూడవ యుద్ధాన్ని నివారించాలని వాంఛిస్తున్నది. సోవియట్ అమెరికాల మధ్య నిరాక్రమణ సంధి జరిగి ఉంటే, మూడవ ప్రపంచయుద్ధ ప్రమాదంచాలా వరకు తగ్గిపోయేది. కనుకనే సోవియట్ ప్రభుత్వంచేసిననిరాక్రమణ సంధి సూచన, ప్రపంచ ప్రజల శాంతి వాంఛకు అనుగుణ్యంగా ఉంది. ఈ సూచనను నిరాకరించుట ద్వారా, అమెరికా యుద్ధోన్మాద ధోరణి మరొక్కసారి రుజువైంది.

కాని శాంతికాముక ప్రజానీకం, తమపోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటారు. యుద్ధోన్మాదుల పథకాలన్నీ భగ్నమై, సుస్థిర ప్రపంచశాంతి ఏర్పడే వరకు, ఈ పోరాటం సాగుతూనే ఉంటుంది.

అఖిలభారత శాంతిసమితి వారి ఆదేశానుసారం ఫిబ్రవరి 1వ తేదీనుండి, 15 రోజులపాటు, భారత ప్రజలందరూ భారత ప్రజల శాంతివాంఛను, ఊరూరా, వాడవాడలా ప్రచారం చేయగలరు. ఆంధ్ర ప్రజలు కూడా ఈ శాంతి పక్షాన్ని జయప్రదంగా జరుపుతారని, ఆశిస్తున్నాము. ప్రపంచ ప్రజాభిప్రాయమే యుద్ధోన్మాదుల ఆట కట్టించటానికి దివ్యౌషధము.

కంబోడియాను గుర్తించడానికి సోవియట్ సంసిద్ధత

నాంపెన్, జనవరి 29

కంబోడియాను గుర్తించడానికి సోవియట్ యూనియన్ అంగీకరించిందని, డౌత్యప్రతినిదులను మార్చుకోవాలని కూడా సూచించిందని అభిజ్ఞవర్గాలవారు వెడిక్కడన్నారు.

తమ దేశాలు దర్శించవలసిందిగా చైనా, సోవియట్‌లు కంబోడియా ప్రధాని సిహనోక్‌ని ఆహ్వానించాయని కూడా ఈ వర్గాలవారన్నారు.

ఉత్తర వియత్నాం ప్రభుత్వం కూడా గతవారం కంబోడియన్ ప్రభుత్వాన్ని గుర్తించడానికి, దౌత్యప్రతినిధివర్గాల మార్పిడికి పరోక్షంగా సంసిద్ధత ప్రకటించిందంటున్నారు.

ఇజ్రేల్‌కు అమెరికా ఆయుధ సహాయం

చేయాలంటే ట్రూమన్, రూజ్వెల్టు సలహా

సంయుక్త ప్రకటన

న్యూయార్క్, జనవరి 29

ఇజ్రేల్ ఆత్మరక్షణ నిమిత్తం ఆ దేశానికి అమెరికా ఆయుధాలు సరఫరా చేయాలంటూ అమెరికా మాజీఅధ్యక్షులు హారీట్రూమన్, రూజ్వెల్టులు సంయుక్త ప్రకటన చేశారు.

ఇజ్రేల్ సరిహద్దులకు ఎంతటి భంగం ఏర్పడనీయమని అమెరికా హామీ ఇవ్వాలంటూ వారు ఆ ప్రకటనలో కోరారు.

సంయుక్త మహారాష్ట్ర కోసం సత్యాగ్రహం

మహారాష్ట్ర పి. యస్. పి. ప్రకటన

పూనా, జనవరి 29

బొంబాయి నగరంతో కూడిన సంయుక్త మహారాష్ట్ర సాధనకోసం సత్యాగ్రహాన్ని, సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించనున్నామని నేడు మహారాష్ట్ర ప్రజాసోషలిస్టు పార్టీ ప్రకటించింది.

సంయుక్త మహారాష్ట్ర పరిషత్ నుండి కాంగ్రెసువాదులందరు వైదొలగాలని మహారాష్ట్ర కాంగ్రెసు నిర్ణయించిన అనంతరం ఈ నిర్ణయాన్ని ప్ర. సో. పార్టీ ప్రకటించింది. కాంగ్రెసు చేసిన నిర్ణయంతో సంయుక్త మహారాష్ట్ర ఉద్యమం మూలన దశలో ప్రవేశించిందని ప్ర. సో. పార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. ఎమ్. జోషీ అన్నారు. శాంతియుతమైన, ప్రజాసామ్యయుతమైన విధానాలను అవలంబించదలచిన వారినందరిని ఐక్యం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.

తమ మొదటి కార్యక్రమం మంత్రి పదవులు లగాయితు, గ్రామ పంచాయితీలవరకు రాజీనామా లివ్వడమేనని, తరువాత సత్యాగ్రహోద్యమం ప్రారంభిస్తామని శ్రీ జోషీ అన్నారు.

"కాకలుతేరిన జాతీయోద్యమ నాయకులు తమకోసం పోరాడతారని ఇంతవరకు మహారాష్ట్ర ప్రజలు ఆశలుపెట్టుకొని ఉన్నారు. చాలా కాలం వేచిఉన్నారు. కాని కాంగ్రెసు వాదులు, వారినాయకులు ప్రజా వాంఛకంటె, తమపార్టీ గురించే ఎక్కువ ఆసక్తి కనబరిచారు. కాని ప్ర. సో. పార్టీ. మాత్రం మునిగినా, తేలినా ప్రజలతోనే ఉంటుంది. సంయుక్త మహారాష్ట్రకోసం పోరాడుతుంది."

పత్రికా రచయితల చట్టాన్ని వెంటనే అమలు పరచాలి

పత్రికా యజమానులకు మద్రాసు పత్రికా రచయితల సంఘంవారి మహాసభ విజ్ఞప్తి

మద్రాసు, జనవరి 29

పత్రికా రచయితల చట్టాన్నిచేసి వారి పని పరిస్థితుల విషయం కొన్ని కనీస హామీలను కల్పించినందుకు పార్లమెంటుకూ ప్రభుత్వానికీ కృతజ్ఞత తెలియపరుస్తూ మద్రాసు పత్రికా రచయితల వార్షిక సమావేశంలో నేడు ఒక తీర్మానం చేశారు.

పత్రికా రచయితల చట్టంలోని నిబంధనలను అమలుజరిపి, పనివారికి యజమానులకు సామరస్యం కుదర్చవలసిందని వారు పత్రికా యజమానులకు విజ్ఞప్తిచేశారు.

పని గంటల పరిమితి నిర్ణయమూ, ప్రావిడెంటు ఫండు, శలవు వసతులు మున్నగు వాటి విషయంలో పత్రికా రచయితల చట్ట నిబంధనలను అమలు జరపడానికి చాలామంది యజమానులు నిరాకరిస్తున్నారనీ, అలాంటివారంతా వెంటనే ఆ నిబంధనలను అమలుజరుపవలసిందనీ వారు కోరారు.

ఇన్ని పుటలకు ఇంతధర వుండాలనీ, పత్రికా రచయితలకు కూడా ప్రాతినిధ్యంగల ప్రెస్ కౌన్సిలును ఏర్పరచాలనీ, పత్రికా విచారణసంఘం వారు చేసిన సిఫార్సులకు త్వరలోనే చట్టరూపం కల్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఒక తీర్మానం చేశారు.

జాగుచేయకుండా తక్షణమే ఒక వేతన నిర్ణాయకసంఘాన్ని నియమించాలని ఈలోగా పత్రికా విచారణ సంఘంవారు సూచించినమేరకు తాత్కాలిక జీతభత్యం స్కేళ్ళను అమలు పరచేటట్లు చేయాలనీ కూడా ప్రభుత్వాన్ని అర్థించారు.

జిల్లా విలేఖరులను కూడా పత్రికా రచయితలుగా పరిగణించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ, పత్రికా యజమానులు జిల్లా విలేఖరులకు అన్ని సౌకర్యాలూ కలగజేయాలని కోరారు.

ప్రూఫు రీడర్లకుకూడా పనిగంటల విషయంలో పత్రికా రచయితల చట్టాన్ని వెంటనే వర్తింప జేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

ప్రొద్దుటూరు నుండి 50 కి పైగా తంతులు

విశాలాంధ్ర అనుకూలనిర్ణయం వెంటనే ప్రకటించాలని వినతి

ప్రొద్దుటూరు, జనవరి 29

విశాలాంధ్ర రాష్ట్రానికి అనుకూలంగా వెంటనే తన నిర్ణయం ప్రకటించాలనిభారతప్రధానిని, కాంగ్రెస్ పెద్దలసంఘంవారిని కోరుతూ కడప జిల్లా ప్రొద్దుటూరునుండి 50 కి పైగా తంతులు వెళ్ళాయి.

తంతులు పంపిన ప్రముఖ సంస్థలు, వ్యక్తులలో పట్టణకాంగ్రెసు, కమ్యూనిస్టు కమిటీలు, మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, రైతు సంఘం, యువజనసంఘం, లారీ యజమానుల సంఘం, ఆర్య వైశ్య సభ, బట్టల వ్యాపారస్థులసంఘం, మండీ, నెయ్యి, నూనె వర్తకుల సంఘాలు, పత్రికా రచయితలసంఘం, హోటల్ యజమానులసంఘం, మాస్టరు నేతన్న సంఘం, డాక్టర్లు, లాయర్లు, భూస్వాములు, సినిమానటకులు, మరాపులు, గుమాస్తాలు వున్నారు.

కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ బాల నారాయణరెడ్డిగారుకూడ తక్షణమే విశాలాంధ్ర నిర్ణయం ప్రకటించాలని కోరుతూ తంతి పంపించారు. తంతులు పంపినవారిలో కొందరు, బళ్ళారినికూడ విశాలాంధ్రలో చేర్చాలని కోరారు. మరికొందరు ద్విభాషా రాష్ట్రాల ప్రతిపాదన పట్ల ఆందోళన వెల్లడించారు.

జమ్మలమడుగు శాసన సభ్యుడు శ్రీ కుందా రామయ్యగారు, ఆర్య వైశ్యసభవారు ఇదేవిధంగా తంతులు పంపించారు.

భారత స్వాతంత్ర్యోద్యమం ముప్పదేళ్ళుగా భాషారాష్ట్రాలను వాగ్దానం చేసింది. కాంగ్రెసుపార్టీ అధికారంలోకివచ్చి ఎనిమిదేళ్ళయినా ఆ వాగ్దానాన్ని అమలుజరుపకపోవటమేగాక వచ్చింది. పూజ్యులైన పొట్టి శ్రీరాములుగారి ఆత్మబలి సందర్భంలో వెల్లువగాలేచి ఆంధ్ర ప్రజానీకం తమ రాష్ట్రాన్ని సాధించుకుంది. అంతవరకూ భీష్మించిన కేంద్ర ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రావతరణానంతరం భాషారాష్ట్రాల సమస్యను పూర్తిగా తోసివేయడం సాధ్యం కాదని గుర్తించింది. ఫజులలీ కమిషన్‌ను నియమించింది. దాని రిపోర్టు వచ్చాక పునర్విభజనకు పూనుకుంది.

ఐతే రాష్ట్రాల నిర్మాణంలో మెజారిటీ ప్రజలు మాట్లాడేభాష, భౌగోళిక సమీప్యం, గ్రామం ప్రాతిపదికగా కేంద్రప్రభుత్వం తీసికోనిరాకరించుతూంది. అందు చేతనే అనేక చిక్కులు వస్తున్నాయి. చివరకు కాంగ్రెసు అధిష్టానవర్గం నిర్ణయాలు లేక పార్టీవారిని కూడ సంతృప్తి పరచడంలేదు. ఈ వాస్తవాన్ని గమనించక ద్విభాషా త్రిభాషా రాష్ట్రాల నినాదం లేవనెత్తితే తెలివితక్కువను, ప్రమాదకర ధోరణిని ప్రదర్శించినట్లవుతుంది.

మహమ్మద్ దీనేతుల్లాక్ 'ఢిల్లీ నుంచి డోలతాబాద్‌కు', 'డోలతాబాద్‌నుండి ఢిల్లీకి' రాజధానిని మార్చినట్లవుతుంది.

అంతేగాదు. చరిత్రగతిని వెనక్కి బట్టించడం ఎంత గొప్పవారికీ సాధ్యం కాదనే సత్యాన్ని అందరం గుర్తించుకోవడం అవసరం.

ముప్పదేళ్లుగా చేసిన వాగ్దానాలను అమలుజరిపి, భాషారాష్ట్రాల నిర్మాణాన్ని పూర్తిచేసి, భారతదేశ ప్రయోజనపుట్టి చేకూర్చాలి.

కరదళ్ళఫలితంగా సింగపూర్ నగరంలోని పల్లపు ప్రాంతాలకు ప్రమాదం ఏర్పడ్డది. 500 మంది పౌరులను ప్రభుత్వం ఖాళీ చేసింది.

ఆంధ్ర కమ్యూనిస్టు మహాసభ సన్నాహాలు

రేవేంద్రపాడు, జనవరి 30

రేవేంద్రపాడులో జరుగనున్న ఆరవ ఆంధ్ర కమ్యూనిస్టు మహాసభ సన్నాహకసంఘం ఇలా ప్రకటిస్తున్నది.

ఆరవ ఆంధ్ర కమ్యూనిస్టుమహాసభ సన్నాహాలు ప్రారంభమైనాయి. మహాసభను జయప్రదం చేయడానికి ప్రజలంతా ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. ప్రతినిదుల శిబిరాల నిమిత్తం అనేకమంది రైతులు తమ గృహాల నిస్తున్నారు. విశాఖలకు వెళ్ళినపుడు అన్నిరకాల ప్రజలు తమకు తోచినవిధంగా సగౌరవాను, ధాన్యరూపంలోను ఇస్తున్నారు. ఇంతవరకు రేవేంద్రపాడునుంచి 600 రూపాయలు, శృంగారపురం నుంచి 200, రెడ్డిపాలెంనుంచి 200 మొత్తం వేయిరూపాయలు విశాఖలు సన్నాహకసంఘ కార్యాలయానికి చేరాయి.

ఇండొనేషియా రాజ్యాంగసభ ఎన్నికలు

జకార్తా, జనవరి 29

ఇండొనేషియా రాజ్యాంగసభ ఎన్నికల ఫలితాలకు సంబంధించిన తాత్కాలిక లెక్కలను 'హరియన్ రక్యాత్' పత్రిక 28 వ తేదీన ప్రకటించింది.

దీనిప్రకారం వివిధపార్టీల ఓట్లు ఇలా వున్నాయి :

నేషనల్ పార్టీ —	8,430,102
ముస్లిం పండితులు —	6,362,435
కమ్యూనిస్టుపార్టీ —	6,043,318
మాస్జూమీ —	5,848,451

స్విట్జర్లండ్‌కి డాక్టర్ లక్ష్మి పయనం

మాతృమూర్తుల మహాసభ సమావేశానికి హాజరవడానికి

విజయనగరం, జనవరి 29

ఆంధ్రరాష్ట్ర మహిళా సంఘాధ్యక్షురాలు, భారతీయ మహిళల జాతీయ సమాఖ్య ఉపాధ్యక్షురాలు అయిన డాక్టర్ జె. వి. లక్ష్మి, ఫిబ్రవరి 2 నుండి జరుగనున్న మాతృమూర్తుల మహాసభ శాశ్వతసంఘం సమావేశానికి హాజరవడానికై నిన్న స్విట్జర్లండ్ బయలుదేరి వెళ్ళారు. రైల్వే స్టేషన్‌లో ఆమెకు పురప్రముఖులు, మిత్రులు ఘనమైన వీడ్కోలిచ్చారు.

"దక్షిణప్రదేశ్"కు కేరళ కార్మికవర్గం తీవ్రప్రతికూల్యం

అల్లీప్పీ, జనవరి 29

"దక్షిణ ప్రదేశ్" నిర్మించాలన్న ప్రతిపాదన అభివృద్ధి నిరోధకమైనదే గాక, కేరళ ప్రజల చిరకాల జాతీయ వాంఛకు పూర్తిగా విరుద్ధమైనదని ఇక్కడ సోమవారంనాడు సమావేశమైన వివిధ వామపక్ష ట్రేడ్ యూనియన్ సంస్థల ప్రతినిధులు స్పష్టంచేశారు.

దక్షిణప్రదేశ్ నిర్మాణాన్ని తీవ్రంగా ప్రతిఘటించాలని కార్మికవర్గానికి సమావేశం విజ్ఞప్తి చేసింది.

ఎర్నాకులంలో అల్లీప్పీ వీధులగుండా మావెలికరతో కలిపి ఒక కోట్టాయంలైలు మార్గాన్ని నిర్మించవలసిన ఆవశ్యకతను గురించి ఈ రాష్ట్రానికి గవర్నరుగా వున్న రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌ను కలుసుకొని నచ్చచెప్పాలని సమావేశంలో నిర్ణయించారు. ఇందుకు గాను రాష్ట్ర శాసనసభలోని ప్రతిపక్ష నాయకుడైన శ్రీ టి. వి. థామస్ నాయకత్వాన ఏడుగురుతో కూడిన ఒక ప్రతినిధివర్గాన్ని నియమించారు.

చాంగ్ విమానాల కూల్చివేత

హాంకాంగ్, జనవరి 29

దక్షిణ చైనారాష్ట్రమైన ఘడకియన్ పై సోమవారంనాడు కొమింటాంగ్ విమానాలు ఎగురుతుండగా, చైనా విమాన విధ్వంసక శతఘ్నులు వాటిలో రెండింటిని కూల్చివేశాయని, మరి రెండింటిని పడగొట్టాయని పెకింగ్ రేడియో ప్రకటించింది.

హైద్రాబాద్ కార్మిక నాయకుడు శ్రీ మగ్దూం మొహియుద్దీన్ ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్సు యూనియన్ అధ్యక్షుడు బనిశెట్టి అప్పారావుగారికి జ్యూలియస్ ఫ్యూచిక్ పతకం బహూకరించారు. ఈ పతకం జెకోస్లోవేకియా కార్మిక సమాఖ్యవారు శ్రీ మగ్దూంకు ప్రాగ్‌లో బహూకరించారు.

తూర్పుబెంగాల్ అంతటా హర్తాల్ : రాజ్యాంగముసాయిదా పట్ల నిరసన

ఢాకా, జనవరి 29

పాకిస్థాన్ రాజ్యాంగ ముసాయిదా బిల్లుపట్ల నిరసన సూచకంగా నేడు తూర్పుబెంగాల్ అంతటా హర్తాల్ జరిగింది. అవామీలీగ్, కణతంత్ర దళం, యువజన, విద్యార్థిసంఘాలు తదితర సంస్థలతోకూడిన అఖిలపక్ష కార్యాచరణసమితి పిలుపు ననుసరించి ఈ హర్తాల్ జరిగింది.

ఢాకాలో షాపులు, ఆఫీసులు నేడు మూతపడ్డాయి. బస్సులుకూడా ఆగిపోయాయి. నగరంలో కీలక ప్రాంతాలలో సాయుధ పోలీసుల కాపలా పెట్టారు. కాని ఎట్టి సంఘటనా జరగలేదు.

సాయంత్రం అవామీలీగ్ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. తూర్పు బెంగాల్ అవామీలీగ్ అధ్యక్షుడు మౌలానా భషానీ సభలో ప్రసంగిస్తూ ప్రజాతంత్ర విరుద్ధమైన రాజ్యాంగానికి వ్యతిరేకంగా, శాంతియుతమైన పోరాటం సాగించవలసిందిగా, ప్రజానీకాన్ని ఉద్బోధించారు. రాజ్యాంగ సభ ప్రతిపక్ష నాయకుడు సుహ్రావర్దీ, పాక్ హోంమంత్రి ఫజ్లుల్ హక్, తూర్పు బెంగాల్ ముఖ్యమంత్రి అబూహుస్సేన్ సర్కార్ వారాంతంలో ఇక్కడ సమావేశమై, 21 అంశాలతో కూడిన కార్యక్రమాన్ని ఆమోదించడంలోనే, తూర్పు బెంగాల్‌కు ముక్తి వుందని ఏకాభిప్రాయానికి వచ్చినట్లు మౌలానా భషానీ చెప్పారు.

తూర్పు బెంగాల్‌కు రాష్ట్రీయ స్వపరిపాలన, సంయుక్త నియోజక వర్గాలు, రాజభాషగా బెంగాలీ గుర్తింపు మున్నగునవి ఈ 21 అంశాలలో వున్నాయి.

సభానంతరం రెండుమైళ్ళపాడవున ఊరేగింపు జరిగింది.

శాంతిస్థాపన, ఫ్యూడల్ శక్తుల నిర్మూలన

తన ప్రభుత్వ లక్ష్యాలని నేపాల్ కొత్తప్రధాని ప్రకటన

కాఠ్మండూ, జనవరి 29

అంతర్జాతీయ సంబంధాలకు సంబంధించినంతవరకు "అన్నిదేశాలతోను స్నేహం" నెరపుకొనే విధానాన్నే తన ప్రభుత్వం అనుసరిస్తుందని నేపాల్ ప్రధానమంత్రి శ్రీ టంకా ప్రసాద్ ఆచార్య నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో స్పష్టంచేశారు.

ప్రధానమంత్రిగా పదవీ స్వీకారం చేసినఅనంతరం మొట్టమొదటి పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ టంకా ప్రసాద్ తన ప్రభుత్వ కార్యక్రమాలను గురించి వివరించారు.

ప్రపంచ శాంతికోసం పోరాడుతున్న శక్తులతో నేపాల్ తప్పనిసరిగా చేతులుకలుపుతుందనీ, శాంతిసాధనకు నిర్మాణాత్మకమైన కృషి చేస్తుందనీ, మిత్రదేశాలైన భారత, చైనా, బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు దేశాలనుంచి సహాయాన్ని తన ప్రభుత్వం ఆశిస్తుందనీ ఆయన చెప్పారు.

ఎలాంటి షరతులు లేకుండా రష్యాకూడా సహాయంచేస్తే, తన ప్రభుత్వం ఆ సహాయ స్వీకరిస్తుందని ఆయన ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

వలస విధానాన్ని, ముఖ్యంగా ఆసియాలోని వలస విధానాన్ని తుదముట్టించటానికీ, ఆసియా సౌహార్దాన్ని పెంపొందించటానికీ నేపాల్ కృషి చేస్తుందని ఆయన అన్నారు.

నేపాల్ ఇరుగు పొరుగున గల రెండు సహోదేశాలైన చైనా, భారత దేశాలలో నూతన ప్రజాసంరంభం పొంగులువారుతోందనీ, అందువల్లనే ఆ రెండుదేశాలు అనుదినం అభ్యుదయ పథంపను సాధించ గలుగుతున్నవనీ అన్నారు.

నేపాల్‌లో నేను తన్నుకొని వున్న ఫ్యూడల్ వ్యవస్థను మొట్టమొదట తన ప్రభుత్వం తుదముట్టిస్తుందనీ, అటు తర్వాత సమానత్వం, సామాజిక న్యాయం విలసిల్లే సమాజస్థాపనకు పూనుకొంటుందనీ శ్రీ టంకా ప్రసాద్ వివరించారు. దేశీయ సమస్యల పరిష్కారానికి ప్రజల సహకారాన్ని, అన్నిపార్టీల తోడ్పాటును ప్రభుత్వం అహ్వానిస్తుందని ఆయన ప్రకటించారు.

తన పార్టీయైన ప్రజా పరిషత్ "నేపాల్‌లోని ప్రజా చైతన్యాన్ని మన్నిస్తూ, సదా ప్రజాసామాన్యానికి బాసటగా నిలుస్తుందని" ఆయన స్పష్టంచేశారు.

'విశాలాంధ్రి'

గుంటూరులో నవజాత శిశువుకు నామకరణం

గుంటూరు, జనవరి 30

గుంటూరు వాస్తవ్యులు శ్రీ మిరియాల పుల్లయ్యగారు తమ నవజాత శిశువుకు 'విశాలాంధ్రి' అని ముచ్చటగా పేరుపెట్టారు. విశాలాంధ్ర వుద్యమములో ప్రముఖపాత్ర వహిస్తున్న 'విశాలాంధ్ర' పత్రికకు రు. 5 లు విరాళమిచ్చారు. అట్లే తమ కుమారుడు చిరంజీవి డాంగే అక్షరాభ్యాస సందర్భంలో, మొట్టమొదటిసారిగా విశాలాంధ్ర నినాదం ఇచ్చిన కమ్యూనిస్టు పార్టీకి మరో రు. 6 లు కానుకగా ఇచ్చారు.

వృద్ధ విప్లవకారునికి సన్మానం

నాగపూర్, జనవరి 29

వృద్ధ విప్లవకారుడు డాక్టర్ పి. యస్. ఖంఖోజీకి నేడిక్కడ ఖంఖోజీ సత్కార సమితివారి తరఫున సేనాపతి బాపట్ పదివేల రూపాయలు సమర్పించారు.

డాక్టర్ ఖంఖోజీభారత స్వాతంత్ర్య సమరానికి విదేశీ సహాయాన్ని సంపాదించడానికి 1905 లో మెక్సికోకు వెళ్ళారు. నాటినుంచీ నేటివరకూ ఆయన అక్కడే స్థిరపడిపోయారు. అర్ధశతాబ్దాంతర్వాత తమ మాతృదేశానికి తిరిగి వచ్చారు.

సన్మానసందర్భంలో ఆయనప్రసంగిస్తూ తన మరణానంతరం తన ఎముకలు మాతృభూమి సారాన్ని పెంచి మంచి పంటలకు దోహదంచేయగలిగితే అదే తనసుకృతంగా భావిస్తానన్నారు.

'సత్వరం విశాలాంధ్ర ఏర్పాటు చేయాలి'

మహబూబ్ నగరు జిల్లా కమ్యూనిస్టుపార్టీ ద్వితీయ మహాసభ డిమాండు

మహబూబ్‌నగరు, జనవరి 27

మహబూబ్‌నగరుజిల్లా కమ్యూనిస్టు పార్టీ ద్వితీయ మహాసభ కొల్లాపురం పట్టణంలో అయిదురోజులపాటు జరిగి శుక్రవారం 20 వ తేదీన విజయవంతంగా ముగిసింది.

జిల్లాలోని నాలుగు తాలూకాల నుండి 50 మంది ప్రతినిధులుగా హాజరయారు. తెలంగాణాకమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ రావి నారాయణ రెడ్డిగారు మహాసభకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయారు.

మహాసభను విజయవంతం మొనర్చేందుకు అయిదుగురితో అధ్యక్షవర్గాన్ని ఎన్నుకొన్నారు. సారథ్య సంఘానికి మరో 7 మందిని ఎన్నుకొన్నారు. మృతవీరులకు భక్త్యంజలి ఘటిస్తూ ప్రతినిధులు రెండు నిముషాల పాటు మౌనాన్ని పాటించారు.

జిల్లా కమిటీ కార్యదర్శి శ్రీ కె. లక్ష్మణాచార్యులుగారు రాజకీయ నిర్మాణ రిపోర్టుప్రవేశపెట్టారు. సుదీర్ఘ చర్చల అనంతరం కొన్ని సవరణలతో నివేదిక ఆమోదించారు. తర్వాత కేంద్రకమిటీ తీర్మానంపై చర్చ ప్రారంభమైంది. దీర్ఘంగా చర్చించిన మీదట పలుసవరణలతో కేంద్రకమిటీ తీర్మానాన్ని ప్రతినిధులు ఆమోదించారు.

తీర్మానాలు

ప్రతినిధులు మొత్తం 13 తీర్మానాలు రూపొందించారు. వాటిలో అత్యంత ప్రధానమైనది సత్వర విశాలాంధ్ర ఏర్పాటుచేయాలని కాంగ్రెస్ ఉపసంఘాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది.

జిల్లా కేంద్రమైన మహబూబ్‌నగరు పట్టణంలో కాలేజీ నిర్మించాలనీ, ప్రతి తాలూకాకేంద్రంలో ప్రసూతికేంద్రం నెలకొల్పాలనీ, రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలనీ, గోవా విముక్తిని కాంక్షిస్తూనూ, అమరవీరుడు సయ్యద్ ఖాశింగారికి జోహార్లర్పిస్తూ, వివిధ తీర్మానాలు గావించారు.

బంజరు భూములకు సంబంధించి గావించిన తీర్మానంలో ప్రజలకు ప్రాతినిధ్యం వహించని భూస్వాములను బంజరు కమిటీల్లో నియమించిన ప్రభుత్వ చర్యను నిరసించాలి. 1954 సంవత్సరం నాటికి సాగుదాన్న భజ్జాలోనున్న బంజరు భూములపై వారికే పట్టాహక్కులు కల్పించాలని కోరారు. లావుని కమిటీల్లో ప్రజా సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని తీర్మానించారు.

జిల్లాలోని రహదారి సౌకర్యాలకు సంబంధించి చేసి తీర్మానంలో మహాసభ 12 ప్రధానమైన వాగులపై వంతెనలను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరింది.

సహకార సంఘాలను ప్రతి గ్రామంలో నెలకొల్పాలనీ, ప్రభుత్వోద్యోగులలో పెచ్చుపెరిగిపోయిన లంచగొండి విధానాన్ని అరికట్టాలనీ, రైతు రుణనివారణకై వెంటనే మారటోరియం ప్రకటించాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభ మరికొన్ని తీర్మానాలు రూపొందించింది.

నూతన కార్యవర్గం

అనంతరం శ్రీ లక్ష్మణాచార్యులు కార్యదర్శిగా నూతన జిల్లా కమిటీని ఎన్నుకొన్నారు. తెలంగాణా కమ్యూనిస్టుపార్టీ మహాసభకు కూడా ప్రతినిధులను ఎన్నుకొన్నారు.

ఊరేగింపు : బహిరంగసభ

మహాసభ ఆఖరురోజున స్త్రీ, పురుషులతో పెద్ద ఊరేగింపు జరిగింది. నాయకులను రథంమీద ఊరేగించారు. తెలంగాణా కమ్యూనిస్టు నాయకులు శ్రీ రావి నారాయణ రెడ్డి, జిల్లా కమిటీ కార్యదర్శి శ్రీ కె. లక్ష్మణాచార్యులు, కట్టెకోనేని గోపాలరావుగార్లు రథంలో ఆసీనులయారు. ఊరేగింపునాపి ప్రజలు మార్గమధ్యంలో శ్రీనారాయణ రెడ్డిగారికి పుష్పమాలలు వేసి తమ ఆదరాభిమానాలను వ్యక్తం చేశారు.

ఊరేగింపు అనంతరం శ్రీ కె. గోపాలరావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ యుతులు నారాయణ రెడ్డి, కె. లక్ష్మణాచార్యులు, కె. గోపాలరావు మున్నగువారు ప్రసంగించారు.

తర్వాత సత్వరం విశాలాంధ్ర ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని, కాంగ్రెసు ఉపసంఘాన్ని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభికులు కరతాళ ధ్వనుల మధ్య ఆమోదించారు.

సభానంతరం కన్నారెడ్డిదళంవారు బుర్రకథ, తదితర వైజ్ఞానిక ప్రదర్శనాలు ఇచ్చారు.

సభకు 5 వేలమంది ప్రజలు హాజరయారు.

విశాలాంధ్రలక్ష్యసాధన

విద్యార్థులు ముందడుగు వేయాలని విజ్ఞప్తి

అనంతపురం, జనవరి 28

అనంతపురం జిల్లా విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎ. వీరప్ప, ప్రధానకార్యదర్శి శ్రీ వి. సాంబమూర్తిగార్లు ఒక ప్రకటన చేస్తూ, విశాలాంధ్రలక్ష్యసాధనకు ముఖ్యంగా విద్యార్థులు ముందడుగు వేయాలని విజ్ఞప్తి చేశారు. ద్విభాషారాష్ట్రాల ప్రతిపాదను ప్రస్తావించి, అనిభాషారాష్ట్రి సిద్ధాంతానికి వెన్నుపోటుగా పరిణమిస్తాయన్నారు.

కృష్ణాజిల్లా ప్రజానాట్యమండలి తీర్మానం

దక్షిణమే విశాలాంధ్ర ఏర్పాటు చేయాలని, బొంబాయినగరంలోనూ సంయుక్తరాష్ట్రాలను నిర్మించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కృష్ణాజిల్లా ప్రజానాట్యమండలి సమావేశంలో తీర్మానించారు.

వెనాలినుండి టెలిగ్రాములు

తక్షణమే విశాలాంధ్ర ఏర్పాటు చేయాలని కోరుతూ [illegible] ప్రధాని నెహ్రూగారు టెలిగ్రాములు పంపారు.

తెనాలి పట్టణ కమ్యూనిస్టుకమిటీ, తెనాలి తాలూకా కమ్యూనిస్టుకమిటీ, తెనాలి స్లాత్ మర్చంట్సు ఎసోసియేషన్, సుల్తానాబాద్ చేనేత కార్మికుల సంఘం, తాలూకా మహిళాసంఘం. బార్ అసోసియేషన్, పట్టణ విద్యార్థి ఫెడరేషన్, హోల్‌సేల్ మర్చంట్సు అసోసియేషన్, రిటైల్ మర్చంట్స్ అసోసియేషన్, తాలూకా వ్యవసాయకూలీ సంఘం.

భద్రాచలం

సత్వర విశాలాంధ్ర నిర్మాణం కోరుతూ భద్రాచలంనుండి క్రింది సంఘాలవారు కాంగ్రెస్ పెద్దల కమిటీకి టెలిగ్రాములు పంపారు.

భద్రాచలపట్టణ కమ్యూనిస్టు కమిటీ, భద్రాచలతాలూకా కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ కోటగిరి కొండలరావుగారు. బార్ అసోసియేషన్ సెక్రటరీ దయనంద సరస్వతిరావు, భద్రాచలం డాక్టరు భాస్కరరావుగారు, ఏజన్సీ రైతుసంఘం.

కూనవరం

తూర్పుగోదావరిజిల్లా కూనవరం గ్రామంలో సత్వర విశాలాంధ్ర నిర్మాణం కోరుతూ కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీల యాజమాన్యాన బహిరంగసభ జరిపారు. సభకు శ్రీ కాటా సీతారామయ్యగారు అధ్యక్షత వహించారు. తెలుగు ప్రాంతాలన్నింటితో విశాలాంధ్ర యేర్పాటు చేయవలసినఅవసరాన్ని వివరిస్తు శ్రీయుతులు టి. వి. ఆర్. చంద్రం, దీకొండ వెంకట కృష్ణయ్య, పి. గురువారెడ్డి, సుందరం, జానకి రామయ్యగార్లు ఉపన్యసించారు.

మైసూరులోని కోలారు, బళ్ళారిలోని గంజాం, కోరాపుట్టిజిల్లాలలోని తెలుగు ప్రాంతాలనుకూడ చేర్చి సత్వర విశాలాంధ్ర నిర్మాణం జరగాలని, బొంబాయితో సహా సంయుక్త మహారాష్ట్రి యేర్పరచాలనీ, బొంబాయి కాల్పులను నిరసిస్తూను తీర్మానాలు చేశారు.

ప్రెస్ పరిశ్రమ స్థితిగతుల విచారణకై త్రైపాక్షిక కమిటీ నియమించాలని

13 వ ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్స్ మహాసభ తీర్మానం

విజయవాడ, జనవరి 30

ఆంధ్రలో ప్రెస్ పరిశ్రమ స్థితిగతులను విచారించేందుకు ప్రభుత్వం ఒక త్రైపాక్షిక సంఘాన్ని నియమించాలని కోరుతూ పదమూడవ ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్సు యూనియన్ మహాసభ తీర్మానించింది.

మహాసభ విజయవాడలో 28, 29 తేదీలలో శ్రీ జోస్యభట్ల సత్యనారాయణగారి అధ్యక్షతన జరిగింది.

ఆంధ్రలో అనేక ప్రెస్‌లను పనులులేక మూసివేయడంవలన నిరుద్యోగం పెరుగుతున్నదనీ, ప్రెస్ పరిశ్రమ స్థితిగతులను విచారించి పరిశ్రమాభివృద్ధికి, నిరుద్యోగ నిర్మూలనకు తగిన సూచనలు చేయడానికి ప్రభుత్వం వెంటనే త్రైపాక్షికి సంఘాన్ని నియమించాలనీ సభవారు ఆ తీర్మానంలో కోరారు.

ప్రభుత్వ ప్రెస్

ఆంధ్ర ప్రభుత్వ ప్రెస్ గత రెండు సంవత్సరాలనుండి పనిచేస్తున్న ప్పటికీ తగినంతమంది పనివారలకు పనిచూపక కాలయాపన చేయడంవలన పని పేరుకుపోతున్నదనీ, కనుక ఎక్కువ మందికి పనికల్పించాలనీ మహాసభ కోరింది. నిరుద్యోగంతో బాధపడుతున్న ప్రెస్ కార్మికులకు పని చూపవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నప్పటికీ, ప్రభుత్వం కొన్ని పరీక్షలుపెట్టి వాటిలో ఉత్తీర్ణులైన ప్రెస్‌వర్గస్థులకు కూడ పనియివ్వకుండా ఆటంకాలు కల్పిస్తున్నదని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ ఆటంకాలన్నింటిని తొలగించి ఎక్కువమంది ప్రెస్‌వర్కర్సుకు తక్షణమే పనిచూపవలసిందిగా మహాసభ కోరింది.

కనీస కోర్కెలనుగూర్చి మహాసభ చేసిన తీర్మానంలో యిలావుంది :

ప్రెస్ కార్మికులకు కనీస వేతన నిర్ణయంగాని, ఎన్ని సంవత్సరాలు పనిచేసినా వుద్యోగం గ్యారంటీగాని లేదు. ఫ్యాక్టరీ, పొవు చట్టాలలోని నిబంధనలు సరిగా అమలు జరిగేటట్లు ప్రభుత్వాధికారులు తగిన అజమాయిషీ చేయడంలేదు. చాలా ప్రెస్‌లలో కార్మికులు అనారోగ్యకరమైన పరిస్థితులలో పనిచేయవలసి వస్తున్నది. కాజ్యుయల్, సిక్కు, ప్రివిలేజ్ సెలవులుకూడా చాలా ప్రెస్‌లలో అమలు జరగడంలేదు. సెలల తరబడి పనిచేసినా ఉద్యోగాలు పర్మెనెంట్ చేయక, పనితగ్గిందనే సాకుతో పని నుండి తొలగిస్తున్నారు. జీతాలు నిర్ణయించడానికికూడా ఒక నిర్ణీతమైన విధానం అవలంబించడంలేదు. కాబట్టి ప్రభుత్వం యీ కనీస కోర్కెలన్నీ తక్షణమే అమలుజరిగేటట్లు శ్రద్ధ తీసుకోవాలని మహాసభ కోరుతున్నది.

తక్షణ విశాలాంధ్ర నిర్మాణం

ద్వితీయ పంచవర్షప్రణాళికలో ప్రెస్ పరిశ్రమకు తగిన ప్రోత్సాహమివ్వాలని కోరుతూ మహాసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. తక్షణమే విశాలాంధ్రను నిర్మించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం ఆమోదించింది. సంయుక్త మహారాష్ట్రి ఆందోళన సందర్భంలో బొంబాయినగర ప్రజలపై జరిపిన పోలీసులుకాల్పులను మహాసభ ఖండించింది. కాల్పులలో మరణించినవారి కుటుంబాలకు హార్దిక సానుభూతిని తెలియజేసింది.

నూతన కార్యవర్గం

ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్సు యూనియన్ నూతన కార్యవర్గానికి యీక్రిందివారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు : శ్రీ బని శెట్టి అప్పారావు, ఉపాధ్యక్షులు : శ్రీయుతులు యం. మల్లికార్జునరెడ్డి, డి. లక్ష్మణస్వామిగార్లు, ప్రధాన కార్యదర్శి : శ్రీ యల్. జోగారావు, సహాయకార్యదర్శులు : శ్రీయుతులు కంచర్ల రామమూర్తి, వి. వీరయ్యగార్లు. కోశాధికారి : శ్రీ యం. సోములు, శ్రీయుతులు ఎ. యతిరాజులు, గుడివాడ సుబ్బారావు, కొంగర వీరయ్య, ఎ. సూర్యనారాయణ, కొంపెల్ల రాఘవేంద్రరావు, కొంపెల్ల సత్యనారాయణ, వి. లక్ష్మయ్య, జి. రంగారావుగార్లు కార్యవర్గసభ్యులుగా ఎన్నికయ్యారు.

విశాలాంధ్ర సాంస్కృతిక మహాసభలు

ప్రతినిధులను విరివిగా పంపి జయప్రదం చేయాలని విజ్ఞప్తి

రాజమండ్రి, జనవరి 24

విశాలాంధ్ర సాంస్కృతిక మహాసభల కన్వీనర్ శ్రీ వై. బాలకోటయ్య, ఆహ్వానసంఘ కార్యదర్శి డాక్టర్ జి. రాజారావుగార్లు యిలా ప్రకటిస్తున్నారు :

"విశాలాంధ్ర సాంస్కృతిక మహాసభలు, వైజ్ఞానికోత్సవాలు ఫిబ్రవరి 11, 12, 13 తేదీలలో ఇక్కడ జరుపనున్నామనే విషయం పాఠకులకు విదితమే.

ఈ మహాసభలు జయప్రదం చేయడానికి, ఆహ్వానసంఘం వుత్సాహంగా సన్నాహాలుజరుపుతున్నది. మహాసభకు అవసరమైన 10 వేల రూపాయల విరాళాలు వసూలుచేయుటకు రాజమండ్రిలోను, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో శ్రీ అంకరాజు శంకరరావు (ప్రముఖ నటకులు, కో-ఆపరేటివ్ ఉద్యమ పితామహులు), శ్రీ అద్దంకి వెంకటేశ్వరరావు (ప్రముఖ ఆర్టిస్టు) శ్రీ డాక్టరు గరికిపాటి రాజారావు, మొదలగు ప్రముఖులు పర్యటిస్తూ, రెండురోజులలో 2 వేల రూపాయలు పోగుచేయగలరని నమ్మకం కలదు.

వీరేశలింగం హైస్కూలు కమిటీవారు, పై మూడు తేదీలు వుత్సవాలు జరుపుటకు, ప్రతినిధుల బసలకు, ఒకరోజు సెలవుదినం గాకపోయినా, సెలవు ప్రకటించి, తోడ్పడుతున్నారు.

ప్రముఖ కళాకారులైన శ్రీ చిత్తూరు నాగయ్య, ఘంటసాల, మాధవపెద్ది, శ్రీమతి జి. వరలక్ష్మి బృందం, ద్వారం, నటరాజు రామకృష్ణ, బాలభారతి, రేడియో పిల్లల బృందం, ఆంధ్ర ఆర్ట్స్ థియేటరు, తమ ఉత్తమ కళారూపాలు ప్రదర్శించడానికి అంగీకరించారు. ఇంకా అనేక జానపద, భరతనృత్యాలు, నాటికలు వుంటాయి.

శ్రీ పండిట్ ఓంకార్ (సంగీత సామ్రాట్) అధ్యక్షులుగానూ, శ్రీ నాగయ్య, బందా, దేవులపల్లి రామానుజం, తాపీ, శ్రీ శ్రీ, ఉపన్యాసకులుగానూ వస్తున్నారు.

కవిసమ్మేళనంలో ప్రముఖకవులు, చిత్రకళాప్రదర్శనంలో ప్రముఖ చిత్రకారులు, శ్రీ ఈశ్వరరావు, కాంతారావు, రంగదాసుగార్లు వ్యాయామ కళలోనూ పాల్గొంటారు.

కాన విశాలాంధ్రలోని వైజ్ఞానిక సంస్థలు, ప్రముఖులు, ప్రజాసంఘాలు రాజకీయ సంస్థలు, తమ ప్రతినిధులను పంపడంద్వారా యీ సభలను జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాం. ప్రతినిధి రుసుము 2 రూపాయలు. ప్రతినిధులుగా రాదలచినవారు ముందుగా ఆహ్వాన సంఘానికి తెలుపగోరతాం.

సమైక్య సాంస్కృతిక రాయబారవర్గం రాక

భారతదేశంలో పర్యటిస్తున్న సమైక్య సాంస్కృతిక రాయబార వర్గం, వైజ్ఞానిక సభలలో పాల్గొనేనిమిత్తం యీనెల 11 వ తేదీన వస్తున్నారు. మహాసభలలో రాయబారవర్గం సందేశ మిస్తుంది. అందువల్ల సాంస్కృతిక సభ 11 వ తేదీ 12 గంటలకు వీరేశలింగం హైస్కూలులో ప్రారంభ మవుతుంది. కాన ప్రతినిధులంతా 11 వ తేదీ పొద్దటికే రాజమండ్రిచేరాలి."

సెల్లూయిడ్ పరిశ్రమ

సెల్లూయిడ్ పరిశ్రమ కనీసం ఆరుగురు ఉద్యోగులుండాలనీ, ఇందులో ఉపయోగిస్తున్న కార్మికులు అక్కడి నుండి వారికుటుంబాల వ్యక్తులే గనుక అరుగురు న్నారు. ఆరోగ్యకరమైన కార్మికులు వెంటనే కలుగకపోయినా ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రజలకు ఆధారమైన ఆ ఒక్క ఒక్క మంచినీటిబావిని చేయడంబావిగా మార్చాలని శ్రీ యస్. రాఘవులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

విజయవాడ రైల్వే గుమాస్తాల సంఘం

నూతన కార్యవర్గ ఎన్నికలు

విజయవాడ, జనవరి 28

విజయవాడ రైల్వేజిల్లా ట్రాఫిక్ సూపరింటెండెంటు, మెకానికల్ యింజనీర్, యింజనీరింగ్ ఆఫీసుల గుమాస్తాలు జనవరి 25 వ తేదీన శ్రీ బి. యల్. నరసింహంగారి అధ్యక్షతన సమావేశమై ప్రత్యేక సంఘం యేర్పాటు చేసుకున్నారు. తమ సంఘాన్ని అఖిలభారత రైల్వే మంత్రిత్వ శాఖలో పనిచేసే గుమాస్తాల సంఘానికి అనుబంధంచాలని తీర్మానించారు.

విశాఖపట్నంలో జరిగిన అఖిలభారత రైల్వే గుమాస్తాలసంఘం సదస్సు తీరాల విషయంలో చేసిన తీర్మానాన్ని యీక్రింద అనుసరించడానికి గుమాస్తాలంతా విశ్వాసంగా ఉండాలని శ్రీ నరసింహంగారు విజ్ఞప్తి చేశారు.

ఆతరువాత కార్యవర్గానికి ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా శ్రీ బి. యల్. నరసింహంగారు, ఉపాధ్యక్షులుగా శ్రీ యస్. సత్యనారాయణ, కార్యదర్శిగా శ్రీ ఇ. యస్. వెంకట్రామన్, కోశాధికారిగా శ్రీ డి. యస్. బి. లింగంగారు ఎన్నికయ్యారు. ఇద్దరు సహాయ కార్యదర్శులుగాను, మరి 7 గురు కార్యవర్గానికి ఎన్నికయ్యారు.

రెండు మూడు తాలూకాలు కలుకలిపి చేపల కేంద్రం

ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ మహాసభలో సంక్షేమశాఖ మంత్రి శ్రీ లచ్చన్న వెల్లడి

విజయవాడ, జనవరి 29

రెండు మూడు తాలూకాలకు కలిపి ఒక చేపలపెంపకం కేంద్రం నెలకొల్పి అమ్మకపు సౌకర్యాలుకూడా కల్పించాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ గౌతు లచ్చన్నగారు నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ సంఘ మహాసభను ప్రారంభిస్తూ తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ సంఘ మహాసభ నేటి ఉదయం విజయవాడలో డాక్టర్ బి. ఎస్. జనార్దనరావుగారి అధ్యక్షతన ప్రారంభమయింది. సభకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనుండి 1300 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ పెదనింగు వీరయ్యగారు సభికులకు స్వాగతమిచ్చారు. విజయవాడ మున్సిపల్ చైర్మన్ శ్రీ పోతిన గణపతిరావు పాత్రుడుగారు జెండా ప్రతిష్ఠాపన చేశారు. ఆహ్వానసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ అవనిగడ్డ నాగభూషణంగారు నివేదిక సమర్పించారు.

సంక్షేమశాఖ మంత్రి లచ్చన్నగారు సభను ప్రారంభించుతూ లోగడ కెనడా ప్రభుత్వం ఆధునికమైన వలలు, యితర పరికరాలు ఇచ్చి ఆంధ్రలో చేపల పరిశ్రమాభివృద్ధికి తోడ్పడమని చెప్పిందనీ, కాని యిప్పుడట్టి సహాయం చేయలేనని తెలిసిందనీ చెప్పారు. కెనడా సహాయాన్ని వినియోగించుకోడానికి తయారు చేసిన పథకాలను కేంద్ర ప్రభుత్వ సహాయంతో అమలు జరుపుతామని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన జాతుల విద్యాభివృద్ధికి రెండేళ్ళనుండి [illegible] రు. 5 లక్షలు ఖర్చుపెడుతున్నదనీ, యింతకంటె అనవసరంగా ఎంత ఖర్చుపెట్టడానికి వీలైతే అంత ఖర్చుపెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందనీ లచ్చన్నగారు చెప్పారు. కేవలం ప్రభుత్వంమీదనే ఆధారపడక ఆగ్నికుల క్షత్రియులలో శ్రీమంతులైనవారు అక్కడక్కడ పాఠశాలలు తోడ్పడాలని కోరారు.

రెండో ప్రణాళికలో వెనుకబడిన తరగతులవారికి గృహవసతి కల్పించడానికి, గ్రామాలలో సహకార పద్ధతులపై వృత్తులకు సంబంధించిన పరిశ్రమలకు ప్రోత్సాహమివ్వడానికి పథకాలున్నాయన్నారు. కష్టజీవులంతా ఒకటేనన్న తత్వంతో అగ్నికుల క్షత్రియులు యితర వెనుకబడిన జాతులతో ఐక్యంగా కృషిచేయాలని లచ్చన్నగారు విజ్ఞప్తిచేశారు.

అధ్యక్షులు శ్రీ బలసాడ జనార్దనరావుగారు మాట్లాడుతూ భూములు లేక వ్యవసాయమే ప్రధాన వృత్తిగా గల అగ్నికుల క్షత్రియులకు వ్యవసాయ శ్రామిక సహకార సంఘాలు నెలకొల్పాలని ప్రభుత్వాన్ని కోరారు. వారికి ప్రభుత్వం తగిన గృహవసతి కల్పించాలన్నారు. పడవల వ్యాపారం చేస్తున్నవారికి రాష్ట్ర భూమితనఖాబ్యాంకు, రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థలద్వారా స్వల్పవడ్డీలకు రుణాలిప్పించాలని కోరారు. పొరుగూరునుండి చదువుకోడానికి వచ్చే అగ్నికుల క్షత్రియ విద్యార్థులకు విద్యార్థి వేతనాలివ్వాలని అభ్యర్థించారు.

శాసన సభ్యులు అనగాని భగవంతరావుగారు, వెనుకబడిన తరగతుల వారంతా ఐకమత్యంతో పనిచేయాలన్నారు.

శ్రీ కొప్పాడ ధర్మారావుగారు చేసిన పరిశ్రమకు యేర్పాటుచేసిన విధంగానే ఆంధ్రకు చేపల పరిశ్రమ సహకార సంఘాల రాష్ట్రి సమాఖ్య నొకదానిని యేర్పరచాలని కోరుతూ ప్రజాళికా సంఘాలలో అగ్నికుల క్షత్రియులకు స్థానాలివ్వాలని చెప్పారు.

శ్రీయుతులు వసమాని వెంకటరమణయ్య, డాక్టర్ వల్లభుని నాగేశ్వరరావు, పెదనింగు నాగేశ్వరరావు, డాక్టర్ నూకాడ ప్రకాశరావు, పాన్నముండ రాయణంద్రరావు, కొక్కిలిగడ్డ జగన్నాథంగార్లు, తదితరులు మత్స్య పారిశ్రామికుల నేడు కొన్నింటున్న వివిధ సమస్యలపై ప్రసంగించారు.

విశాలాంధ్ర సాంస్కృతిక మహాసభలు

ప్రతినిధులను విరివిగా పంపి జయప్రదం చేయాలని విజ్ఞప్తి

రాజమండ్రి, జనవరి 24

విశాలాంధ్ర సాంస్కృతిక మహాసభల కన్వీనర్ శ్రీ వై. బాలకోటయ్య, ఆహ్వానసంఘ కార్యదర్శి డాక్టర్ జి. రాజారావుగార్లు యిలా ప్రకటిస్తున్నారు :

"విశాలాంధ్ర సాంస్కృతిక మహాసభలు, వైజ్ఞానికోత్సవాలు ఫిబ్రవరి 11, 12, 13 తేదీలలో ఇక్కడ జరుపనున్నామనే విషయం పాఠకులకు విదితమే.

ఈ మహాసభలు జయప్రదం చేయడానికి, ఆహ్వానసంఘం వుత్సాహంగా సన్నాహాలుజరుపుతున్నది. మహాసభకు అవసరమైన 10 వేల రూపాయల విరాళాలు వసూలుచేయుటకు రాజమండ్రిలోను, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో శ్రీ అంకరాజు శంకరరావు (ప్రముఖ నటకులు, కో-ఆపరేటివ్ ఉద్యమ పితామహులు), శ్రీ అద్దంకి వెంకటేశ్వరరావు (ప్రముఖ ఆర్టిస్టు) శ్రీ డాక్టరు గరికిపాటి రాజారావు, మొదలగు ప్రముఖులు పర్యటిస్తూ, రెండురోజులలో 2 వేల రూపాయలు పోగుచేయగలరని నమ్మకం కలదు.

వీరేశలింగం హైస్కూలు కమిటీవారు, పై మూడు తేదీలు వుత్సవాలు జరుపుటకు, ప్రతినిధుల బసలకు, ఒకరోజు సెలవుదినం గాకపోయినా, సెలవు ప్రకటించి, తోడ్పడుతున్నారు.

ప్రముఖ కళాకారులైన శ్రీ చిత్తూరు నాగయ్య, ఘంటసాల, మాధవపెద్ది, శ్రీమతి జి. వరలక్ష్మి బృందం, ద్వారం, నటరాజు రామకృష్ణ, బాలభారతి, రేడియో పిల్లల బృందం, ఆంధ్ర ఆర్ట్స్ థియేటరు, తమ ఉత్తమ కళారూపాలు ప్రదర్శించడానికి అంగీకరించారు. ఇంకా అనేక జానపద, భరతనృత్యాలు, నాటికలు వుంటాయి.

శ్రీ పండిట్ ఓంకార్ (సంగీత సామ్రాట్) అధ్యక్షులుగానూ, శ్రీ నాగయ్య, బందా, దేవులపల్లి రామానుజం, తాపీ, శ్రీ శ్రీ, ఉపన్యాసకులుగానూ వస్తున్నారు.

కవిసమ్మేళనంలో ప్రముఖకవులు, చిత్రకళాప్రదర్శనంలో ప్రముఖ చిత్రకారులు, శ్రీ ఈశ్వరరావు, కాంతారావు, రంగదాసుగార్లు వ్యాయామ కళలోనూ పాల్గొంటారు.

కాన విశాలాంధ్రలోని వైజ్ఞానిక సంస్థలు, ప్రముఖులు, ప్రజాసంఘాలు రాజకీయ సంస్థలు, తమ ప్రతినిధులను పంపడంద్వారా యీ సభలను జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాం. ప్రతినిధి రుసుము 2 రూపాయలు. ప్రతినిధులుగా రాదలచినవారు ముందుగా ఆహ్వాన సంఘానికి తెలుపగోరతాం.

సమైక్య సాంస్కృతిక రాయబారవర్గం రాక

భారతదేశంలో పర్యటిస్తున్న సమైక్య సాంస్కృతిక రాయబార వర్గం, వైజ్ఞానిక సభలలో పాల్గొనేనిమిత్తం యీనెల 11 వ తేదీన వస్తున్నారు. మహాసభలలో రాయబారవర్గం సందేశ మిస్తుంది. అందువల్ల సాంస్కృతిక సభ 11 వ తేదీ 12 గంటలకు వీరేశలింగం హైస్కూలులో ప్రారంభ మవుతుంది. కాన ప్రతినిధులంతా 11 వ తేదీ పొద్దటికే రాజమండ్రిచేరాలి."

నాటకాలు, బుర్రకథ ప్రదర్శనాలపై ఆంక్ష

కృష్ణాజిల్లా ప్రజానాట్యమండలి తీవ్ర ఆక్షేపణ

విజయవాడ, జనవరి 28

ఆంధ్రలో నాటకాలు, బుర్రకథల ప్రదర్శనాలపై ఆంక్ష విధించే బిల్లుకు కృష్ణాజిల్లా ప్రజానాట్యమండలి సమావేశంలో తీవ్ర ఆక్షేపణ తెలియజేశారు. మండలివారు ఆమోదించిన తీర్మానంలో యిలావుంది:

"నాటకాలు, బుర్రకథల వంటి ప్రదర్శనాలపై యిలా బిల్లులద్వారా ఆంక్షలు విధించడం [illegible] ప్రభుత్వం కోర్కెకు కొలమానాని ఆవిధమైన చర్యలని మొదట్లో [illegible] లలో [illegible] బిల్లును, ఆంధ్ర ప్రభుత్వం శాసనసభా సమావేశంలో ప్రవేశపెట్టనున్నది. ఈ బిల్లు రాజ్యాంగ, సాహిత్యాలపై తెల్లుతీసే విధంగా వుంది. కాబట్టి ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతున్నాము. ఈ బిల్లు చట్టం కాకుండా నిరోధించాలని శాసన సభ్యులను కోరుతున్నాము."

కాకినాడ అరుణోదయ కళాసమితి నిరసన

కాకినాడ అరుణోదయ కళాసమితి బుర్రకథదళం తరఫున శ్రీ పేపకాయల వెంకట్రావుగారు ఒక ప్రకటన చేస్తూ, నాటకాలు, బుర్రకథలు గట్రా ప్రదర్శనాలను నిషేధించే బిల్లును నిరసించారు. ఆంధ్ర ప్రజానీకం గట్టి ఆందోళనచేసి, దీనిని ఉపసంహరింపచేయుటకు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ బిల్లు మాల అల్లాకరమైనదనీ, నిరంతరమైనదనీ కృష్ణాజిల్లా అంగలూరునుండి శ్రీ కొడాలి ఉమామాహేశ్వరరావు, శ్రీ కామూరి వెంకటేశ్వరరావుగారలు ఒక సంయుక్త ప్రకటనలో నిరసించారు.



...కాని నాణ్యత ఒకదాన్ని మరోదానికన్న పైస్థాన మందుంచినది. వెంట్రుకలను వలువుచేయునట్టిది అనేకమున్నవి, కాని నాణ్యత లోహాను తదితర వాటికన్న అగ్రస్థానమందుంచినది.

లూరు

జాగ్రత్తనిద్దమైన వెంట్రుకలను సహజంగా వలువుచేయునట్టిది.

సోల్ ఏజెంట్లు : ఎస్. ఎస్. అంజల్ వారా అహమదాబాద్ 1.
ఏజెంట్లు : పి. కోర్కర్ & అండ్ కా. బొంబాయి 2.
విజయ మెడికల్ సిండికేట్, విజయనగరం - విజయవాడ.

రేడియో

జనవరి 1 బుధ॥

విజయవాడ: (357.1 మీటర్లలో) ఉదయం:
6-50 స్వాగతము;
6-55 ప్రసారవిశేషాలు;
7-0 (తె. వా.);
7-15 ఉదయగానం;
7-30 మద్రాసువలె;
8-0 (ఆం. వా.);
8-15 త్యాగరాజఉత్సవం
12-30 మ॥ విద్యార్థులకు;
1-0 మద్రా

ద్విభాషారాష్ట్రాలు దేశ ఐక్యతకు భంగకరం

అఖిల భారత భాషారాష్ట్రాల సంఘాధ్యక్షుడు శ్రీ జోధ్ ఖండన

నాగపూర్, జనవరి 29

ద్విభాషా రాష్ట్ర నిర్మాణ ప్రతిపాదన భారత దేశ ఐక్యతను విచ్ఛిన్నం చేసే అతి ప్రమాదకరమైన పరిస్థితులను తెచ్చిపెడుతుందని అఖిలభారత భాషారాష్ట్ర సంఘాధ్యక్షుడు శ్రీ కె. జి. జోధ్ నేడు ఒక ప్రకటన చేశారు.

భాషారాష్ట్రాల సంఘం ఈ ప్రతిపాదనను తీవ్రంగా ప్రతిఘటిస్తుందనీ, ద్విభాషారాష్ట్రాలు లేదా బహుభాషా రాష్ట్రాలు నిర్మించాలనే ప్రతిపాదన చాల అభివృద్ధి నిరోధకమైనదని, ఈ ప్రతిపాదనను శాంతియుత పద్ధతుల్లో ప్రతిఘటించవలసిందిగా దేశప్రజలందరికీ భాషారాష్ట్రాల సంఘం విజ్ఞప్తి చేస్తున్నదని ఆయన అన్నారు.

కాంగ్రెసు వైదొలగినా సంయుక్త మహారాష్ట్ర ఉద్యమం ఆగదు

30 వేలమంది హాజరైన పూనా సభలో మహారాష్ట్ర కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ జధే ప్రకటన

పూనా, జనవరి 29

సంయుక్త మహారాష్ట్రి పరిషత్ నుండి వైదొలగడానికి అధ్యక్షుడు శ్రీ బి. ఎస్. హిరే తదితర కాంగ్రెసు వాదులు సంసిద్ధమైనప్పటికీ, సంయుక్త మహారాష్ట్ర ఉద్యమం ఆ ధ్యేయం సాధించేవరకు అవిచ్ఛిన్నంగా సాగిపోతుంది అని మహారాష్ట్ర కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు, శ్రీ కె. ఎస్. జధే నేడిక్కడజరిగిన 30 వేలమంది సభలో తెలియజేశారు.

సంయుక్త మహారాష్ట్ర ఉద్యమానికి మహారాష్ట్ర కాంగ్రెసు ద్రోహం చేసిందని శ్రీ జధే తన ప్రసంగంలో నిశితంగా ఖండించారు.

సంయుక్త మహారాష్ట్ర పూనా నగర మహాసభ సందర్భంలో ఈసభ జరిగింది.

సంయుక్త మహారాష్ట్రను కోరే అందరిని, అన్నిరాజకీయ పక్షాల నాయకులను సమావేశపరచి, ఒక అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేసేందుకుగాను సోషలిస్టు నాయకుడు శ్రీ ఎస్. ఎమ్. జోషికి మహాసభవారు పూర్తి అధికారం ఇచ్చారు.

ద్విభాషా రాష్ట్రాల నిర్మాణాన్ని సభవారు ప్రాతికూల్యం తెలుపుతూ బొంబాయితో సహా సంయుక్త మహారాష్ట్రను ఏర్పాటు చేయాలని పునరుద్ఘాటించారు.

బొంబాయి తదితర ప్రాంతాల్లో పోలీసు కాల్పులకు మృతిజెందినవారికి జోహారులర్పించుతూను, బొంబాయి కాల్పులపై న్యాయవిచారణజరగాలనీ సంయుక్త మహారాష్ట్రి కొలేవారందరికిలిసి ఐక్యసంఘటనను ఏర్పాటు చేసుకోవాలని కోరుతూ సభవారు తీర్మానాలు చేశారు.

కరీం నగరులో విద్యార్థుల ప్రదర్శన

హైస్కూలు హెడ్మాష్టరును బదిలీచేయాలని డిమాండు

కరీంనగరు, జనవరి 29

కరీంనగరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని బదిలీ చేయాలనే కోర్కెను పునరుద్ఘాటిస్తూ స్థానిక విద్యార్థులు ఈ నెల 20 వ తేదీన తిరిగి ప్రదర్శనలు జరిపారు.

స్థానిక హైస్కూలు హెడ్మాష్టరు చర్యలకు నిరసనగా విద్యార్థులు చాల కాలంగా ఆందోళన చేస్తున్నారు. ఈవిషయాన్ని లోగడ ఉన్నత విద్యాశాఖాధికారులకు తెలియజేసి హెడ్మాష్టరుపై చర్యతీసుకోవాలని కోరారు. తత్ఫలితంగా హెడ్మాష్టరును ట్రాన్సఫర్ చేసేందుకు ఉన్నతాధికారులు గతంలో అంగీకరించిన కారణంగా విద్యార్థులు ఆందోళనను తాత్కాలికంగా విరమించారు.

విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వామన్‌రావు ఇప్పటికి విచ్చేసి హెడ్మాష్టరుగారిని ట్రాన్సఫర్ చేయకుండా ప్రయత్నించిన ఫలితంగా విద్యార్థులు మళ్ళీ ఈ రగింపు జరిపినట్లు తెలుస్తున్నది.

జనగామ తాలూకాలో పంచాయితీబోర్డు ఎన్నికలు

కమ్యూనిస్టుపార్టీ తరపున ఇద్దరు స్త్రీ అభ్యర్థుల పోటీ

జనగామ, జనవరి 29

వరంగలుజిల్లా జనగామ తాలూకాలోని 15 గ్రామాల్లో జరుగనున్న పంచాయితీబోర్డు ఎన్నికలు ఫిబ్రవరి 2 - 20 తేదీల మధ్య జరుగుతాయి. మొత్తం స్థానాలు 98. ఓటర్ల సంఖ్య 46062. పోటీలేకుండా కాంగ్రెసు 47 స్థానాలు కైవశం చేసుకున్నది.

మిలిగిన 51 స్థానాలకు కమ్యూనిస్టు పార్టీ 36, కాంగ్రెసు 51 మందిని, ప్రజాసోషలిస్టు పార్టీ ఏడుగురిని నిలిపింది. స్వతంత్రప్రతిపక్షం పోటీ చేస్తున్నారు.

కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులలో ఇద్దరు స్త్రీలు ఉన్నారు. కడవెండిలో నల్లా వజ్రమ్మ, నుమ్మట పంచాయితీ బోర్డులోని రెండు స్థానాలకు ఆనంద దాసు రామలక్ష్మమ్మగారు పోటీ చేస్తున్నారు.

వృత్తిపన్నులకు నిరసనగా కావలి వర్తకుల హర్తాళ్

కావలి, జనవరి 23

నెల్లూరుజిల్లా కావలి పంచాయితీ బోర్డువారు విధించిన వృత్తిపన్నులకు నిరసనగా కావలి వర్తకసంఘంవారు ఈ నెల 19, 20 తేదీలు పూర్తిగా హర్తాళ్ జరిపారు.

తొలిరోజు ఉదయం వర్తకులంతా పూరేగింపుగా బయలుదేరి స్థానిక డిప్యూటీ కలెక్టరుకు మెమోరాండం సమర్పించారు. తరువాత సాయంత్రం స్థానిక న్యాయవాది శ్రీ పశుమర్తి సత్యనారాయణగారి అధ్యక్షతను సభ జరిగింది. సభలో శ్రీ చక్కా సత్యనారాయణగుప్త మొదలైన వర్తకప్రముఖులు మాట్లాడారు.

తదుపరి 20 వ తేదీన లోకల్ గోడౌన్ల యిన్ స్పెక్టరు కావలిలో క్యాంపుచేసియున్న సందర్భంలో వర్తకులంతా వెళ్ళి తమ కోర్కెల్ని తెలుపుకొన్నారు. అందుకు లోకల్ బోర్డుల యిన్ స్పెక్టరు ముందుడిమాండ్ల ప్రకారం పన్నులు చెల్లించి, తరువాత అప్పీలుచేసుకొమ్మని చెప్పారు.

మాసుకోట

వరంగలు జిల్లా మానుకోట తాలూకా వ్యవసాయ కూలీసంఘ అధ్యక్షులు ఒక ప్రకటన గావిస్తూ తాలూకాలోని బంజరు భూములను నిరుపేదలకు దక్కకుండా చేస్తున్న ప్రభుత్వ చర్యలను నిరసించారు. వ్యవసాయ కూలీలు తమ సంఘాల్లో విరివిగా చేరి ఐక్యంగా హక్కులను సాధించుకోవాలని విజ్ఞప్తిచేశారు.

బొంబాయి మంత్రుల రాజీనామాల సమస్య

న్యూఢిల్లీ, జనవరి 29

తమ రాజీనామాలను అంగీకరించవలసిందని కోరడానికి బొంబాయి మంత్రులు శ్రీ హిరే, చవాన్‌గార్లు ఇక్కడకు వస్తున్నట్లు తనకేమీ వర్తమానం చేరలేదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ నేడు తెలియజేశారు.

పూనాలో జరుగుతున్న మహారాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఏమి నిర్ణయాలు చేసిందీ తనకు ఇంకా వర్తమానం రాలేదని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శ్రీమన్నారాయణ అన్నారు.

"దక్షిణప్రదేశ్‌పై" సమాలోచనలు

ఫిబ్రవరి 1, 2 తేదీల్లో బెంగుళూరుకు శ్రీ నెహ్రూ రాక

మద్రాసు, జనవరి 29

ఫిబ్రవరి 2 వ తేదీన ఐ. రా. స. ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సమితి మహాసభ ప్రారంభోత్సవం నిమిత్తం శ్రీ నెహ్రూ ఇక్కడకు రానున్నారు.

దక్షిణ ప్రదేశ్ నిర్మాణ ప్రతిపాదన గురించి మద్రాసు, మైసూరు తీరుతెన్నుల ముఖ్యమంత్రుల అభిప్రాయాలు తెలుసుకోడానికి ఆయన యత్నిస్తారని తెలుస్తోంది. ఆ తేదీల లోనే ఈ మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరుగుతుందట.

ఐ. రా. స. కార్యదర్శి హామర్ షెల్డు డమాస్కస్‌లో మాట్లాడుతూ అరబ్ కాందిశీకుల సమస్య పరిష్కారం కావలెనని ఉద్ఘాటించారు.

బొంబాయిలో తిరిగి కాల్పులు

ఇద్దరికి గాయాలు, పదిమంది అరెస్టు

బొంబాయి, జనవరి 29

బొంబాయి మధ్యభాగంలోని శాకుంతల్ ద్వార ప్రాంతంలో ప్రదర్శకులు షాపులపై రాళ్ళు, పెంకులు విసరుతున్నారని పోలీసులు నేడు తిరిగి కాల్పులు చేశారు.

కాల్పుల్లో యిద్దరు గాయపడ్డారు. 15 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

గత, ఆదివారం తెరువాత తిరిగి కాల్పులు జరగడం ఇదే మొదటిసారి. ముందు జాగ్రత్తకోసం ఫిబ్రవరి రెండవ తేదీవరకు కర్ఫ్యూ విధించారు. కాని నగరంలో ఇంతవరకు ఎట్టిహడావుడీలేదు.

నేటి సాయంత్రం పోలీసులు గస్తీ తిరుగుతుండగా అంతక్రితం బాగా అల్లర్లు జరిగిన శాకూర్ ద్వార ప్రాంతంలో కొంతమంది ఒక మేడపై ఎక్కి రాళ్ళు పెంకులతో ఒక దుకాణంపై దాడిచేయడానికి సంసిద్ధంగా ఉన్నారనీ, అది కనిపెట్టి పోలీసులు ఆ మేడను చుట్టుముట్టి తలుపులను బలవంతంగా తీసుకొని లోన ప్రవేశించబోతుంటే ప్రదర్శకులు పోలీసులను ఎదుర్కొన్నారనీ, అంతట పోలీసులు కాల్పులు కాల్చారనీ పి. టి. ఐ. వార్తాసంస్థ కథనం.

ఐ. రా. స. కార్యదర్శి హామర్ షెల్డు డమాస్కస్‌లో మాట్లాడుతూ అరబ్ కాందిశీకుల సమస్య పరిష్కారం కావలెనని ఉద్ఘాటించారు.

శ్రీశైలానికి తొలిపారిగా రహదారి

కర్నూలు, జనవరి 29

ఇంతవరకు కాలినడకను తప్పితే మరొక మార్గంలేని శ్రీశైలక్షేత్రానికి మొన్న రిపబ్లిక్ దినోత్సవం రోజున జీపుపై ప్రయాణం చేయడానికి వీలైన రహదారి ప్రారంభించబడింది. దోర్ణకల్లునుండి శ్రీశైలానికి 32 మైళ్ళ పొడవున ఈ రోడ్డును నిర్మించారు.

మదాంసూంగ్‌కు కరాచీ కార్పొరేషన్ సన్మానం

కరాచీ, జనవరి 29

ప్రస్తుతం పాకిస్తాన్‌లో పర్యటిస్తున్న చైనా ప్రజారిపబ్లిక్ జాతీయ శాసనసభ స్థాయీసంఘ ఉపాధ్యక్షులు మదాంసూంగ్ చింగ్‌లింగ్‌కు కరాచీ కార్పొరేషన్, నేడు "నగర స్వాతంత్ర్య" బిరుదును ప్రదానంచేసి సన్మానించింది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కార్మిక సౌకర్యాలపట్ల అలక్ష్యం

రాష్ట్ర ప్రెస్ వర్కర్ల మహాసభలో శ్రీ మగ్దుం మొహియుద్దీన్ విమర్శ

విజయవాడ, జనవరి 29

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కార్మికులకు యెట్టి సౌకర్యాలు కల్పించటం లేదని హైద్రాబాద్ ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ మగ్దుం మొహియుద్దీన్ నేడు విజయవాడలో 13వ ఆంధ్రరాష్ట్ర ప్రెస్‌వర్కర్స్ మహాసభలో విమర్శించారు.

మొదటి ప్రణాళికలో ఉత్పత్తి పెరిగి యజమానుల లాభాలు హెచ్చినా కార్మికుల జీతాలు పెరగలేదన్నారు. కార్మికులకుసౌకర్యాలు కల్పించడానికి అంగీకరించని ప్రభుత్వం కార్మికులపై అదనపు పనిభారాన్నిమోపి ఉత్పత్తిని పెంచాలని చూస్తున్నదన్నారు. దాన్ని కార్మికవర్గం అంగీకరించదనీ తెలుసుకున్న ప్రభుత్వం కార్మిక వర్గాన్ని చీల్చి, జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకత్వాన్ని కార్మికులపై రుద్దచూస్తున్నదని చెప్పారు.

అయితే రెండో ప్రణాళికలో భారీ పరిశ్రమల నిర్మాణం, ప్రభుత్వరంగంలో కీలక పరిశ్రమలు నెలకొల్పడం హర్షించదగ్గ విషయాలని శ్రీ మగ్దుం చెప్పారు. ఇంపీరియల్ బ్యాంకును, జీవితభీమా సంస్థలను ప్రభుత్వం వశంచేసుకోవడం అభివృద్ధికి సూచనలన్నారు.

ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్సు యూనియన్ జీతాల పెంపుదలకోసం, సెలవులకొరకు జరిపిన కృషిని ప్రశంసించి ప్రెస్ కార్మికుల నెదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యతతో తీవ్రకృషి సల్పాలని శ్రీ మగ్దుం ఉద్బోధించారు.

విశాలాంధ్ర సమస్యను ప్రస్తావించి తెలంగాణాలో కొద్దిమంది స్వార్థపరులు, పెడత్రోవపట్టించబడిన మధ్యతరగతి ప్రజలు కొద్దిమంది తప్ప మిగతా ప్రజానీకమంతా యితర ప్రాంతంలోని తెలుగుజాతి ప్రజలతో ఎప్పుడు ఐక్యమవుదామా అని ఎదురుచూస్తున్నారని చెప్పారు.

ఉపన్యాస ప్రారంభంలో శ్రీ మగ్దుం అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గించి శాంతివాతావరణాన్నేర్పరచడంలో పెట్టుబడిదారీ, వలస, అర్ధవలసదేశాలలోని కార్మికవర్గంనిర్వహించిన ప్రముఖ పాత్రను వివరించారు. శాంతిశక్తులు బలపడటంవలన యుద్ధవాతావరణంతగ్గి వలస,అర్ధవలసదేశాల అంతర్గత అభివృద్ధికి అవకాశమేర్పడిందన్నారు.

బహిరంగ సభలో ప్రసంగం

భాషారాష్ట్రాల ఉద్యమాన్ని పెడదోవలు పట్టించడానికి ద్విభాషా రాష్ట్రాల నినాదాన్ని కాంగ్రెసు పరిపాలకవర్గం చేబట్టిందనీ, ఈ కుట్రను కార్మికవర్గం సహించదనీ శ్రీ మగ్దుం మొహియుద్దీన్ నేటి సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయ భవనంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ హెచ్చరించారు.

రాష్ట్ర ప్రెస్ కార్మికుల మహాసభ సందర్భంలో జరిగిన యీ సభలో శ్రీ మొహియుద్దీన్ ప్రసంగించుతూ రాష్ట్రాలపునర్విభజన సమస్యపరిష్కారానికి భాషారాష్ట్రసూత్రమొక్కటే శరణ్యమని, ఇదికాక వేరే ఏ మార్గం అవలంబించినా దేశాన్ని అల్లకల్లోలం చేసి జాతీయ విచ్ఛిన్నకర పరిస్థితులు చేజేతులా కొని తెచ్చుకోవడమేనని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ద్విభాషా రాష్ట్రాల నిర్మాణం వలన ఆ రాష్ట్రాల ప్రజలమధ్య స్పర్ధలు వైరుధ్యాలు పెచ్చు పెరగడమే కాక కార్మిక వర్గ ఐక్యతకూడ విచ్ఛిన్నమవుతుందని అందుచేత ఇట్టి విధానాన్ని కార్మికవర్గం ప్రతిఘటించాలని అన్నారు.

ఆంధ్ర తెలంగాణా ప్రజల చిరకాలంగా కోరుతున్న విశాలాంధ్రను ఎట్టిజాగు చేయకుండా ప్రభుత్వం నిర్మించాలనీ ఈ విషయంలో ఎట్టి పొరపాటు చేసినా అనవసర ఆందోళనకు తావివ్వడమే కాగలదని అన్నారు. ఇంతవరకు భాషారాష్ట్రాలను కావాలంటూ వచ్చిన ఆంధ్ర హైద్రాబాద్ ముఖ్యమంత్రులు శ్రీ గోపాలరెడ్డి, రామకృష్ణరావు గార్లు అధికారవర్గం ద్విభాషారాష్ట్ర నినాదం ఎత్తేసరికి ఒకరు విశాలాంధ్ర మహారాష్ట్రాలు కలవాలనీ, మరొకరు విశాలాంధ్ర - కర్ణాటకలు కలవాలని వంత పాడినందుకు శ్రీ మొహియుద్దీన్ విచారించారు. ఈ అదను తీసుకుని ప్రత్యేక తెలంగాణావాదులు శ్రీరంగారెడ్డి, చెన్నారెడ్డి గార్లుకూడా ద్విభాషారాష్ట్రాలు కావాలంటున్న సంగతి గమనించదగిందన్నారు. ద్విభాషారాష్ట్రాలు, బహుభాషారాష్ట్రాల ప్రతిపాదనలతో దేశంలో అంతులేని గందరగోళం వ్యాపింపజేశారనీ, కాని అంతిమాత్రం చేత భాషారాష్ట్ర నిర్మాణ వాంఛ అణగారి పోదని ప్రజలు ఈ కుట్రను ఓడించితీరాలని హెచ్చరించారు.

సోవియట్, చైనా, తూర్పు యూరప్ రాజ్యాల ప్రజలు స్వాతంత్ర్య దినోత్సవాలను అత్యంత ఉత్సాహంతో జరుపుకోవడం తాను చూశాననీ, కాని భారత దేశంలో మొన్న జరిగిన రిపబ్లిక్ దినోత్సవం ఇంచుమించు విచారజనంగా జరిగిందనీ భాషారాష్ట్ర విషయంలో ప్రభుత్వం ప్రజలను దగాచేయడం వలననేకాక ప్రజల జీవన పరిస్థితులు బాగుపడక పోవడమే యిందుకు కారణమని అన్నారు.

పాక్ ముస్లింలీగ్ అధిపతిగా అబ్దుల్ రాబ్ నిష్తార్ ఎన్నిక

కరాచీ, జనవరి 29

పాకిస్తాన్ ముస్లింలీగ్ అధ్యక్షులుగా అబ్దుల్ రాబ్ నిష్తార్ నేడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

నేడిక్కడజరిగినముస్లింలీగ్ కౌన్సిల్ సమావేశంలో అబ్దుల్ రాబ్ నిష్తార్ పేరును పాకిస్తాన్ ప్రధాని చౌధరీ మహమ్మదలీ ప్రతిపాదించగా, తూర్పు పాకిస్తాన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు తమిజుద్దీన్ బలపర్చారు.

కే. శే. లియాఖత్ అలీఖాన్ హయాంనాటినుంచి ఇప్పటివరకు ఒకే వ్యక్తి పాకిస్తాన్ ప్రధానిగాను, ముస్లింలీగ్ అధ్యక్షుడుగానూ కూడా వుంటూ వచ్చారు.

ఇప్పుడు నిష్తార్ ముస్లింలీగ్ అధ్యక్షుడుగా ఎన్నిక కావటంతో ఆ సంప్రదాయం మారిపోయింది.

అబ్దుల్ రాబ్‌నిష్తార్ పాకిస్తాన్ అవతరించినపిమ్మట పశ్చిమ పంజాబు గవర్నరుగాను, అటుపిమ్మట నజిముద్దీన్ మంత్రివర్గంలో పరిశ్రమలశాఖామంత్రిగాను పనిచేశారు. 1953 లో నజిముద్దీన్ మంత్రివర్గాన్ని పాకిస్తాన్ గవర్నరు జనరల్ గులామ్ మహ్మద్ బర్తరఫ్ చేసిన తర్వాత, నిష్తార్ తిరిగి న్యాయవృత్తిలో ప్రవేశించి, కాలక్షేపం చేస్తున్నారు.

నెల్లూరులో ప్రాథమిక ఉపాధ్యాయ దినోత్సవం

నెల్లూరు, జనవరి 20

అఖిలభారత ప్రాథమికోపాధ్యాయ దినోత్సవం నెల్లూరులో ఇటీవల జిల్లా ఉపాధ్యాయ సంఘం, పట్టణ ఉపాధ్యాయ సంఘాల సంయుక్త యాజమాన్యాన జయప్రదంగా జరిగింది. స్థానికి టీచర్స్ ట్రెయినింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ టి. ఎస్. వెంకటాచారిగారు అధ్యక్షతవహించారు.

ప్రాథమిక విద్యా నిర్వహణ బాధ్యత యావత్తూ కేంద్ర ప్రభుత్వమే తీసుకోవాలని కోరుతూ తీర్మానించారు.

కావలి విశ్వోదయ కళోత్సవాలు

కావలి, జనవరి 26

నెల్లూరుజిల్లా కావలిలో ఈ నెల 16 నుండి విశ్వోదయ కళోత్సవాలు జరిగాయి. ప్రతినిత్యమూ, నాటక పోటీలు, సంగీత కచేరీలు, నృత్య ప్రదర్శనాలు ఏర్పాటు చేశారు. పట్టణ ప్రజలు వేలాదిగా ఈ ప్రదర్శనాలను చూశారు.

హరిజనులపై అక్రమ చర్యలు

భూస్వాములకు మునసబు మద్దతు

ఎర్రగొండపాలెం, జనవరి 24

మార్కాపురంతాలూకా కంకణాల పల్లె మజరాపాపన్నపాలెం భూస్వాములు ఇంజను రామయ్య, మద్దినేని గురవయ్య, ఎర్వ త్రిపురయ్య, వెనుగంటి కోటయ్య హరిజనులు వేసికొనివున్న వామిదొడ్ల కంప పీకి కుప్పలు పెట్టించారు. వారు ఈ విధంగాచేయడానికి గ్రామమునసబు మాగులూరి రామయ్య పూర్తి మద్దతుఇచ్చారు.

హరిజనులు తమకు జరిగిన అన్యాయాన్ని గురించి జిల్లాకలెక్టరు, జిల్లా పోలీసు సూపరింటెండంటుగార్లకు అర్జీలు పెట్టుకొన్నారు.

నెల్లూరుపింగాణీఫ్యాక్టరీ కార్మికతగాదా పరిష్కారం

ఒప్పందంపై ఉభయ పక్షాల సంతకాలు

నెల్లూరు, జనవరి 28

నెల్లూరు పింగాణీ కార్మిక సంఘానికి, ఫ్యాక్టరీ మేనేజిమెంటుకు ఏర్పడిన తగాదా నేడు పరిష్కారమైంది. ఒప్పందంపై మేనేజిమెంటు తరఫున చీఫ్‌సిరమిక్ ఎక్స్‌పర్ట్ శ్రీ పి. కె. బోస్, ఫ్యాక్టరీ మేనేజరు శ్రీ కె. లక్ష్మీనారాయణ రెడ్డిగారలు, కార్మిక సంఘం తరఫున అధ్యక్షుడు శ్రీ పి. రామకోటయ్య, కార్యదర్శి శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం, కోశాధికారి శ్రీ ఎస్. వెంకటయ్య, కార్యనిర్వాహకవర్గ సభ్యుడు శ్రీ ఎ. తాతయ్యగారలు సంతకాలు చేశారు. పింగాణీ కార్మికులకు ఇదొక విజయంగా భావించబడుతున్నది.

కార్మిక సంఘానికి, ఫ్యాక్టరీ మేనేజిమెంటుకు, జీతాల ఇంక్రిమెంట్ల విషయంలోను, సెలవులు మొదలగు విషయాలలోను చాల కాలంనుంచి తగాదా ఏర్పడి పరిష్కారం కాకుండావుంది. అందు మీదట జనవరి 1 వ తేదీ జరిగిన యూనియన్ వార్షిక సమావేశంలో ఈ తగాదా జనవరి ఆఖరుకు పరిష్కరింపబడాలని, లేనియెడల వెంటనే సమ్మెనోటీసు యివ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ తగాదా పరిష్కారనిమిత్తం నేటి వుదయం గుంటూరు లేబరు కన్సిలియేషను ఆఫీసరు శ్రీ కె. సత్యమూర్తిగారు ఇక్కడకువచ్చి ఇండియా సిరమిక్సు లిమిటెడ్ మేనేజిమెంటు ప్రతినిధులను, కార్మికసంఘ ప్రతినిధులను సమావేశపరచి తగాదా హంగాలన్నింటికైన చర్చలు జరిపించారు. దీర్ఘచర్చలపిమ్మట వుభయపక్షాలకు ఒక ఒప్పందం కుదిరింది.

ఒప్పందం వివరాలు

ఒప్పందం ప్రకారం 1956 జనవరి 15 నుండి ఫ్యాక్టరీలో పనిచేస్తున్న 141 మంది కార్మికులకు రోజుకు రెండణాలు చొప్పున కూలి హెచ్చిస్తారు. గోవాలో తుపాకీకాల్పులు జరిపినందుకు నిరసనగా 1955 ఆగస్టు 16 వ తేదీ ఒకపూట ఫ్యాక్టరీకార్మికులందరు సమ్మెచేయగా ఆపూటకు కూలి ఇవ్వలేదు. ఇప్పుడు అందరికి ఆ పూట కూలి ఇస్తారు. రొంగతనం చేశాడనే నేరంక్రింద 1955 జులై 18వ తేదీన పని నుండి డిస్మిస్ చేయబడిన దాసి నరసింహం అను వర్కరును తిరిగి పనిలో పెట్టుకొంటారు. అయితే ఆ వర్కరు క్షమాపణపత్రం వ్రాసి యివ్వాలని మేనేజిమెంటు కోరింది.

కార్మికులు సెలవుకావలసి వచ్చినపుడు మూడుదినాలు ముందుగానే సెలవుచీటీ కావాలని అడుగుతూ మేనేజిమెంటు ఇంతవరకు సెలవులు నిరాకరిస్తూవచ్చింది. ఇకముందు అలా కాకుండా వర్కర్లు సెలవుచీటీ పంపుకుంటే సెలవు గ్రాంటుచేయడానికి మేనేజిమెంటు అంగీకరించింది. అయితే ఏ సెక్షనులోకాని పనిపూర్తిగా కుంటుబడకుండా అంటే ఒకే సెక్షనులో ఒకే దఫా ఎక్కువమంది కార్మికులు సెలవు పెట్టకుండా నూడాలని మేనేజిమెంటు కోరింది. 1955 మే మాసంలో 21 మంది కార్మికులకు 20 రోజులకు "లీ ఆఫ్ కంపెన్సేషన్" యివ్వకుండా వున్న విషయమై అసిస్టెంటు లేబరు కమిషనరు మూడవ వంతు కంపెన్సేషన్ యివ్వవచ్చునని సిఫారసు చేసివున్నారు. ఈ విషయమై ప్రభుత్వం పంపే ఉత్తర్వును అంగీకరించడానికి ఉభయపక్షాల వారు సమ్మతించారు. ఫ్యాక్టరీలో పనిచేసే విషయమై లోటుపాట్లు రానివ్వమని యూనియన్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. కార్మికులు, మేనేజిమెంటు ఒకరికొకరు సుహృద్భావంగా వుండేందుకు వుభయపక్షాలవారు అంగీకరించారు.

ఈ అగ్రిమెంటులోని షరతులు కాకుండా ఫైరింగ్ స్క్వాడులోని కార్మికులకు చెప్పులు కుట్టించి ఇచ్చేందుకు మేనేజిమెంటు అంగీకరించింది.

శ్రీ క్షేత్రయ్య, త్యాగరాజుల జయంత్యుత్సవాలు

కూచిపూడి గ్రామంలో ఫిబ్రవరి 1వ తేదీనుండి 5 వరకు

కూచిపూడి, జనవరి 30

కృష్ణాజిల్లా కూచిపూడి శ్రీ లలిత నాట్యకళాసమితివారి యాజమాన్యాన శ్రీ క్షేత్రయ్య, త్యాగరాజుల జయంత్యోత్సవాలు ఫిబ్రవరి 1 నుండి 5వ తేదీవరకు కూచిపూడి గ్రామంలో జరుగుతాయి. ఈ 5 రోజులలో గానసభలు, భరతనాట్యం, భామకలాపం, కూచిపూడివారి నాట్యాలు ప్రదర్శించబడతాయి.

కూచిపూడి పోదలచినవారు గుడివాడ - అవనిగడ్డ బస్సులోగాని, బందరు - శ్రీకాకుళం బస్సులోగాని పోవచ్చును.

లేఖాంశం

వ్యవసాయ శాఖవారు ఎరువులు అప్పులు యిస్తూ రైతులనుండి - సంవత్సర చందా, వ్యవసాయ శాఖవారు ప్రచురించే పుస్తకాల కొనుగోలు, జీలుగ విత్తనాలు వగైరాలకు ప్రతి వారినుండి రు 7-8-0 లు వీగబట్టుకుంటున్నారు. ఈ కరువు దినాలలో పేదలపై ఇట్టి మామూళ్ళు నిర్బంధంగా వసూలుచేయడం ఆపుచేయాలని అనంతపురం జిల్లా చీమలవాగు పల్లెనుండి పి. వెంకయనాయుడుగారు వ్రాస్తున్నారు.

ఫ్రెంచి మొరాకోలోని వివిధ జాతీయ పక్షాలకు చెందిన అనుచరుల సమ్మేళనముందు ఎలాంటి పోట్లాటలు జరగకుండా నిరోధిస్తామని ఆ పక్షాలకు చెందిన నాయకులు మొరాకో సుల్తాన్ మహమ్మద్ యూసఫ్ సమక్షాన శపథం చేశారు.



దగ్గు!

కుటుంబములో బొంగురు గొంతుక, గొంతుకలో నెప్పి తక్షణ నివారణ

టుస్సనాల్

(దగ్గు-మందు)

తీసుకొనుటవల్ల తగ్గును

(బిడ్డలకు, పెద్దవారికి అతి సులభమైన నివారణ

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త — కాట్రగడ్డ రాజగోపాలరావు—ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు, బకింగ్ హాం పేట, విజయవాడ. సంపాదకవర్గం — మోటూరు హనుమంతరావు, [అధ్యక్షులు] కంభంపాటి సత్యనారాయణ, కాట్రగడ్డ రాజగోపాలరావు.